
తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :14 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం జులై 09, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన

**న్యూఢిల్లీ,జూలై8(తెలుగువెలుగు):**న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మిగతావి 2లో



## రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

- ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్,8(తెలుగు వెలుగు):** ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ మిగతావి 2లో

## శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం





# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**మహబూబాబాద్,8(తెలుగు వెలుగు):**బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్దంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి మిగతావి 2లో

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

- ☛ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- ☛నీళ్ల ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ☛ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా



**హైదరాబాద్,8(తెలుగు వెలుగు):** తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగిం చారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంవాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్ మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. మిగతావి 2లో



# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

- రాంగ్‌రూట్‌లో వచ్చి కారును ఢీకొన్న ట్రక్కు
- ప్రమాదంలో దంపతులు, ఇద్దరు పిల్లల మృతి
- కారులో మంటలు చెలరేగడంతో నలగురి దేహాలు బుగ్గి

**హైదరాబాద్,8(తెలుగు వెలుగు):** అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల మిగతావి 2లో

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు
- హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం



**సిమ్లా,జూలై8(తెలుగు వెలుగు):** హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం మిగతావి 2లో



## సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎ బృందం పరిశీలన

- యాజమాన్యం నిర్లక్ష్యమేకారణమని వ్యాఖ్య
- క్షతగాత్రుల్లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు మృతి

**హైదరాబాద్,జూలై8(తెలుగు వెలుగు):** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ-(ఎన్‌డిఎంఎ) బృందం పరిశీలిచింది. అనంతరం నిర్వహణలోపాలపై సిగాచీ యాజమాన్యంపై ఎన్‌డిఎంఎ ప్రశ్నల వర్షం కురిపించింది. యాజమాన్యం సరిగ్గా సమాధానం ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంస్థ అధికారుల స్పందనపై బృందం అసంతృప్తి వ్యక్తం చేసింది. రసాయన పరిశ్రమ గురించి తమకు తెలుసని, పేలుడు ఎలా సంభవించిందో చెప్పాలని వ్యాఖ్యానించింది. ప్రమాదానికి యాజమాన్య నిర్లక్ష్యమే కారణమని ప్రాథమికంగా అంచనా వేసింది. ఇదిలావుంటే సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇప్పటివరకూ మిగతావి 2లో

## నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

- 18 మంది గల్లంతు



**కాఠ్‌మాండు,జూలై8(తెలుగు వెలుగు):** రుతుపవనాల కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో నేపాల్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. నేపాల్-చైనా మధ్య ఉన్న మైత్రి వంతెన బోటెకోషి వద్ద మంగళవారం కొట్టుకుపోయింది. ఈ వరదల కారణంగా 12 మంది నేపాలీలు, 6 మంది చైనీయులు గల్లంతయ్యారు. కాట్‌మాండుకు ఈశాన్యంగా 120 కిమీ దూరంలో ఉన్న ఈ వంతెన వరద బీభత్సంతో మంగళవారం తెల్లవారు జామున 3.15 గంటల సమయంలో కూలిపోవడంతో సరిహద్దులో ట్రాఫిక్ దెబ్బ తింది. తప్పిపోయిన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. ఇద్దరు పోలీస్ అధికారులతోపాటు మొత్తం 11 మిగతావి 2లో

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

(మొదటి పేజీ తరువాయి)

కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్'ను'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటు న్నారని ఆయన ఆరోపించారు. 'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) (ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్) ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్ని స్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

# శాంతియుతంగా బోనాల జాతర నిర్వహణ

- బోనాల ఉత్సవాలపై సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్,జూలై8(తెలుగు వెలుగు):** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు- పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ÷-లపై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు- వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శాని-టైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు-కు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ- వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్దార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు- తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్దార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ- అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

# కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

(మొదటి పేజీ తరువాయి)

పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు- చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళు ్ల, ఊరు బాగుంటు-ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే...

(మొదటి పేజీ తరువాయి)

ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కే÷-చీలో సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకు న్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు.సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

# నీట మునిగిన బ్యాంకుకు కాపలా..?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శు నకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

# సిగాచి పరిశ్రమలో ఎన్‌డిఎంఎం బృందం పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

44 మంది ప్రాణాలు కోల్పోయారు. పాశమైలారం సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మృతుల సంఖ్య 44కు చేరింది. ఈ ఘటనలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో ఇద్దరు మృతి చెందారు. పనేషియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆరిఫ్, ధ్రువ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అఖిలేశ్వర్ మృతి చెందారు. ఇవాళ ఇద్దరి మృతితో ఈ ఘటనలో ఇప్పటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 44కు చేరింది.మరోవైపు నేడు పాశమైలారం సిగాచీ పరిశ్రమకు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ- బృందం రానుంది. ఘటనా స్థలాన్ని కఉ:ఆ బృందం పరిశీలించనుంది. పరిశ్రమలో పేలుడుకు గల కారణాలపై ఎస్‌డీఎంఏతో కలిసి అధ్యయనం చేయనుంది. ప్రమాదానికి గల కారణాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదిక ఇవ్వనుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో సూచనలు చేయనుంది.

# నేపాల్-చైనా సరిహద్దులో కూలిన వంతెన..

(మొదటి పేజీ తరువాయి)

మందిని నేపాల్ ఆర్మీ, సాయుధ పోలీస్, నేపాల్ పోలీస్ సంయుక్త బృందం రక్షించినట్టు జాతీయ విపత్తు నివారణ అథారిటీ వెల్లడించింది.వరదల వల్ల భారీ నష్టం జరిగిందని రసూవా జిల్లా ప్రధాన అధికారి అర్జున్ పాడెల్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తక్షణం తరలి వెళ్లాలని అధికారులు హెచ్చరించారు. ఈలోగా ధాడింగఖ జిల్లా గజూరి మున్సిపాలిటీ పరిధి లోని త్రిశూలి నది నుంచి రెండు మృతదేహాలను పోలీసులు వెలికి తీయగలిగారు. మునిగి పోయిన రసువగఢి జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన చైనా జాతీయుడు ఒకరితోపాటు మొ త్తం 22 మంది కార్మికులను,నేపాల్ ఆర్మీ రక్షించగలిగింది. జలవిద్యుత్ ప్రాజెక్టు కూడా పాక్షికంగా దెబ్బతింది.

# భద్రాచలం ఇవోపై దాడి దుర్మార్గం

- చంద్రబాబు వెంటనే స్పందించాలన్న మంత్రికొండా సురేఖ



**హైదరాబాద్,జూలై8(తెలుగు వెలుగు):** భద్రాచలం ఈవో రమాదేవిపై జరిగిన దాడి ఘటనపై మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. ఈవోలపై దాడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. దేవాలయ భూములను కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఏపీ సీఎం చంద్రబాబును కొండా సురేఖ కోరారు. ఏపీలోని పురుషోత్తపట్నంలో భద్రాచలం రామాలయానికి చెందిన భూముల్లో ఆక్రమణలను అడ్డుకునేందుకు మంగళవారం ఈవోతో పాటు సిబ్బంది వెళ్లారు. ఈవోపై గ్రామస్థులు దాడి చేశారు. దీంతో ఆమె స్పృహ కోల్పోయారు. ప్రస్తుతం ఈవో రమాదేవి భద్రాచలం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
బుధవారం, 09 జూలై 2025



## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వర్...



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం):** నిజామాబాద్ జిల్లా ఎర్గట్ల మండలంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన పడాల రాజేశ్వర్ గారిని ఈరోజు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాల్వతో సన్మానించడం జరిగింది. ఏర్గట్ల మండలంలో శాంతి భద్రత విషయంలో ఎస్సై గారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు రాజపూర్ణానంద ము జనరల్ సెక్రెటరీ బద్దం శ్రీనివాస్ డి,ఆర్,ఎస్ నాయకులు జక్కని మధు అంజిరెడ్డి లక్కము నరసయ్య బ్యాంక్ గంగారం భాను ప్రసాద్ జైనుద్దీన్ మర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్.ఎస్.వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ జన్మదిన వేడుకలు...

**- కేటీఆర్, హరీష్ రావులను కలిసి ఆశీర్వాదం తీసుకున్న అశ్వంత్ కుమార్...**





**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ వి ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన జన్మదిన సందర్భంగా బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావులని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

## బట్టా పూర్‌ను సందర్శించిన డిఎల్‌పీవో శివ క్రిష్ణా



**తెలుగు వెలుగు ప్రతినిధి(ఏర్గట్ల మండలం ):** ఏ ర్గట్లమండలంలోని భట్టాపూర్ గ్రామాన్ని ప్రత్యేక అధికారి, డి ఎల్ పి ఓ శివకృష్ణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించినట్లు దీనితోపాటు, గ్రామస్థాయి వైద్య సిబ్బందితో కలిసి గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ కై అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి మహిళ గ్రూప్ ద్వారా మొదట లక్ష రూపాయలు రుణం ఇవ్వడం జరుగుతుందని, ఇండ్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని ఆయన అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు వర్ష, శ్రీదేవి, వివో కుందేనా లక్ష్మి, అంగన్వాడి టీచర్లు ఎం పద్మ, ఈ పద్మ, కారోబార్ శంకర్, తదితరులు, ఆయన వెంట ఉన్నారు

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు





**కేశంపేట:** కేశంపేట మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో "ఇందిరా మహిళా శక్తి సంబరాలు" సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి కిష్టయ్య హాజరు అయి మాట్లాడుతూ ప్రభుత్వ సహకారం తో మహిళా సంఘాలు ఎంతో ప్రగతి సాధించయని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల లకు చైర్మన్ గా ఏర్పాటు. పోల్ట్రీ , డైరీ , పాడి పరిశ్రమ, ఎంటర్ ప్రైజెస్ , సోలార్ యూనిట్లు , ఆర్టీసీ బస్సులు, గోదాం లు , పెట్రోలు బంక్ లు మొదలైన స్కీములు ఏర్పాటు చేసి కోటి మహిళా లను కోటీశ్వరులను చెయ్యడమే ప్రభుత్వం లక్షం అన్నారు.ఈసమావేశంలో సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య లక్మి ,కార్యదర్శి సుగుణమ్మ కోశాధికారి గీత , మండల ఎపియం భగవంతు , సీసీ లు రామచంద్రయ్య, మల్లేష్ , యాదయ్య , నర్సింహా , సమాఖ్య అకౌంటెంట్ కవిత , వివిధ గ్రామాల అధ్యక్ష , కార్యదర్శి లు మరియు వివోఏ లు పాల్గొన్నారు. **ఇందిరా మహిళా శక్తి సంబరాలు షెడ్యూలు** 7 నుండి 18 వరకు సంబరాలు ..7న జిల్లా స్థాయిలో,8న మండల స్థాయిలో,9న గ్రామ స్థాయిలో, 10న నుండి 18 వరకు నియోజకవర్గ స్థాయిలో వడ్డీ లేని ఋణాలు చెక్ ల పంపిణీ కార్యక్రమాలు ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో జరుగుతాయని పేర్కొన్నారు

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో రివ్యూ సమావేశం...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై మంగళవారం గాంధీభవన్లో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ జరిగింది. ఏ ఐ సి సి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ మీటింగ్ పై పార్టీ నాయకులతో మహేష్ కుమార్ విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంటు, కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. జై సంవిధాన్ సమావేశం విజయవంతం కావడంపై మహేష్ గౌడ్ రమేష్ తో పాటు స్థానిక నాయకులను అభినందించారు. భవిష్యత్తులోనూ పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపైన ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విషయమై సమావేశంలో చర్చించారు.జనరల్ సెక్రెటరీ ధారా సింగ, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**● విద్యా బోధన, వసతి ,పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి... పి . ప్రావీణ్య,జిల్లా కలెక్టర్**






**సంగారెడ్డి జిల్లా జులై 8 తెలుగు వెలుగు ప్రతినిధి:** కంది మండలంలోని మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల వసతులు, ఆహార నాణ్యత, పరిశుభ్రత , విద్య బోధన వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా పరిశీలించారు. . ముందుగా కలెక్టర్ హాస్టల్ గదులనుపరిశీలించారు. మెనూ బోర్డు ప్రదర్శనను తిలకించారు . అనంతరం కిచెన్ షెడ్, డైనింగ్ హాల్ను పరిశీలించారు . ఆ సమయంలో వసతి గృహంలో భోజనం చేస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ముచ్చటించారు. డైనింగ్ టేబుల్ వద్ద భోజనం చేస్తున్న విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన కలెక్టర్ ఆహారం రుచి ఎలా ఉంది సమయానికి భోజనం అందుతుందా మేను ప్రకారం భోజనం అందిస్తున్నారా వంటి ప్రశ్నలు అడిగి వారి అభిప్రాయాలుతెలుసుకున్నారు. తర్వాత తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. అందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో ఎదుర్కొంటున్న సమస్యలు అవసరాలపై కూడా వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .... విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు అవసరమైన బోధన ఉపకరణాలను ఉపయోగించి విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆరోగ్యపరంగా విద్యార్థులపై తగిన శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గురుకుల ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చూడాలని ,వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న వసతులను విద్యార్థులకు పూర్తిస్థాయిలో అందేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. గురుకులాల లక్ష్యం సామాన్యుల పిల్లలకు ఉత్తమ విద్యను అందించడమేనని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జిల్లా మైనార్టీసంక్షేమ అధికారి దేవుజ , గురుకుల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, అధికారులు ఉన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వైఎస్ఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం: బండి రమేష్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎమ్మెల్యేగా ఎంపీగా ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతిని పురస్కరించుకొని కూకట్పల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కేపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బడ్డీ రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్మెంట్ ఆరోగ్యశ్రీ వంటి వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అనంతరం బాలాజీ నగర్ హాలో కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో బాలనగర్ లో నాగిరెడ్డి ఆధ్వర్యంలో అల్లాపూర్ మస్తాన్ రెడ్డి రంగారావు ఆధ్వర్యంలో ప్రాంతాల్లోనూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి బండి రమేష్ నివాళులర్పించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి అబ్బాయి రోజు జయంతి సందర్భంగా మెడికల్ క్యాంపు కూడా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస, మైనారిటీ నాయకులు, SC సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఫోటో స్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

**● బాధితులకు కుటుంబ భరోసా చెక్కులను అందజేసిన రాష్ట్ర నాయకులు**



**సదాశివపేట జులై 8 తెలుగు వెలుగు ప్రతినిధి** / సదాశివపేట పట్టణంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నైవేద్యాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్,లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుటుంబ భరోసా బాధితులు సామల రవికుమార్ కుటుంబ సభ్యులకు రూ 1,60,000 చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ భరోసా ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, రుమాండ్ల రాజు, బండారి పాండు, మల్లేశం సత్యనారాయణ, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ మెన్స్ బోటిక్ షాప్ ప్రొప్రైటర్ కుశాల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి డైనమిక్ లీడర్




కీ.శే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. శేరిలింగంపల్లి గాంధీనగర్ ఎన్ ఎన్ రెడ్డి బోటిక్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుని నాయకులు ప్రసంగించడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గావైయస్ రాజశేఖర్ రెడ్డి గారు చేసినసేవలను కొనియాడుతూ స్మరించుకుంటూ ప్రజలందరికీ అన్నదమ్ముల వలె అక్క చెల్లెలు వలె ఆదరించిన రాజశేఖర్ రెడ్డి గారిని జ్ఞప్తికి తెచ్చుకున్నారు. పేదరిక నిర్మూలనకు అనేక విధాల ప్రణాళికలు తయారుచేసి సేవలు చేయడం జరిగింది అని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న రాజశేఖర్ రెడ్డి అందరినీ కలుపుకొని పోవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం అందరికీ తెలిసిన విషయమే. ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్దలు , కార్యకర్తలు పాల్గొనడం సంతోషం అని భేరి రామచంద్ర పేర్కొనడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ నేతాజీ నగర్ కాలనీరెడ్డి బోటిక్ ఎన్ ఎన్ రెడ్డి గారు అభిమానులు కార్యకర్తలు హాజరై దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారికి సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాయుడు. ,మౌలానా, కెనరసింహ యాదవ్ , బాలరాజ్ సాగర్, భరత్ , శ్రీనివాస్, అశోక్, కిరణ్, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు.



## సిగాచి పరిశ్రమను సందర్శించిన ఎన్డిఎంఏ బృందం

• సిగాచి పరిశ్రమ ప్రమాద స్థలాన్ని నిశితంగా అధ్యయనం చేసిన ఎన్‌డిఎంఏ కేంద్ర బృందం






**సంగారెడ్డి జిల్లా జులై 8 తెలుగు వెలుగు ప్రతినిధి:** ఇటీవల భారీ ప్రమాదం జరిగిన పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీ ని మంగళవారం జాతీయ విపత్తు నివారణ సంస్థ బృందం సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఎంఏ కేంద్ర బృందం కమిటీ సభ్యులు, సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరగడానికి గల కారణాలపై నిశితంగా అధ్యయనం చేశారుపరిశ్రమలో జరిగిన భారీ ప్రమాదానికి గలకారణాలుఅధ్యయనం చేయడంతో పాటు ఇలాంటి సంఘటనలు పరిశ్రమలలో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర ప్రభుత్వం నిర్వహణ సంస్థ కమిటీ సభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంఘటన జరిగిన తీరును బృందం సభ్యులకు వివరించారు. ప్రమాదం జరిగిన తర్వాత చేపట్టిన సహాయక చర్యలను కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య, జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్, పరిశ్రమల శాఖ, అగ్ని మాపక శాఖ,కార్మిక శాఖ, పోలీసు,రెవెన్యూశాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం బోనాల ఊరేగింపులో పాల్గొన్న చింత సాయినాథ్ ...





**సంగారెడ్డి జిల్లా జులై 8 తెలుగు వెలుగు ప్రతినిధి:** కేంద్రంలో ఆషాడ మాసం పురస్కరించుకుని సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా జరిగింది... బోనాల ఊరేగింపు కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఐబీ నుంచి అస్తబల్ ఎల్లమ్మ తల్లికి బోనాలను సమర్పించారు.. పోతురాజులతో కలసి చింత సాయినాథ్ చిందులు వేశారు... నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు శాలువాతో చింత సాయినాథ్ ని సన్మానించారు... బోనాల ఊరేగింపు లో పాల్గొనడం సంతోషంగా ఉందని చింత సాయినాథ్ తెలిపారు.కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు లకడారం ప్రభు వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం ఉపాధ్యక్షులు రాంజోల్ ప్రభు కార్యదర్శి మురహరి సలహాదారులు పెంటయ్య కోశాధికారి శేఖర్, ఉప కోశాధికారి ప్రభు యువత గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు నాయి అధ్యక్షులు చరణ్ ఉపాధ్యక్షులు అనిల్ ప్రధాన కార్యదర్శి రాము వర్కింగ్ ప్రెసిడెంట్ రాము మరియు ఉద్యోగ సంఘం నాయకులు యాదయ్య రాజారామ్ సుకుమార్ కిష్టయ్య అశోక్ రాష్ట్ర మహిళా అధ్యక్షులు ఆకాశవేణి, జిల్లా అధ్యక్షులు అనసూయ తదితరులు పాల్గొన్నారు...

## పేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంగళవారం అశ్వారావుపేట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామాలలో కొత్తగా నిర్మించిన సిసిరోడ్లు, గ్రామ పంచాయతీ భవనం, పాఠశాలలో అదనపు తరగతి గదులలను జారె రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అభివృద్ధే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు. అదే విధంగా ఎమ్మెల్యే తన పుట్టినరోజు సందర్భంగా ఆయా గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమాలు నిర్వహించి పాఠశాల ఆవరణల్లో విద్యార్థులతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పచ్చదనంతో కూడిన గ్రామీణ వాతావరణం మన ఆరోగ్యానికి భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడుములపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బూట్లు తదితర అవసరమైన విద్యా సామగ్రి పంపిణీ చేశారు. వేదాంతపురం గ్రామంలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామకృష్ణ, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, ఇజిఎస్ ఎపిఓ కే రామచంద్రరావు, ఆర్ఐ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతాల పండుగ



**తెలుగు వెలుగు ప్రతినిధి (ఏర్గట్ల మండలం).:** ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ గిరిజన తండా వాసులు మంగళవారం సీతాల పండుగను ఘనంగా నిర్వహించారు పండుగ కార్యక్రమంలో భాగంగా తాండవాసులు ఏడుగురు అమ్మవార్ల కోసం గూడాల నైవేద్యాన్ని డప్పు వాయిద్యలతో తీసుకెళ్లి నైవేద్యమును భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు సమర్పించారు ప్రజలు రైతులు సుఖ సంతోషాలతో బాగుండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు దిగుబడి బాగా రావాలని అమ్మవాళ్లను తాండవాసులు వేడుకున్నారు ఈ సందర్భంగా తాండవాసులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సమృద్ధిగా కురవాలని,పంటలు బాగా దిగుబడి రావాలని అమ్మ వాళ్ళని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూ ఖ్య ఆంజనేయులు తాండ నాయక్, కారోబారీలు భూ ఖ్య తిరుపతి, మాలవత్ భీమా నాయక్, పూజారి నారాయణ నాయక్, తాండవాసులు దయానంద్ నాయక్, శ్రీనివాస్, వెంకట్,మాలవత్ రవి నాయక్ బాదావత్ శివ నాయక్ సంతోష్ నాయక్, శ్రీధర్ నాయక్, నందు నాయక్, గజేందర్ నాయక్ శివ నాయక్ రాజేష్ నాయక్ రమేష్ నాయక్ మంగ్య నాయక్ భీముడు నాయక్ నాజు నాయక్, రాజు నాయక్, భూక్యా వెంకటినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా స్టడీ మెటీరియల్స్, డిజిటల్ క్లాస్ కంటెంట్ విద్యార్థులకు అందజేత




**సంగారెడ్డి జిల్లా జులై 8 తెలుగు వెలుగు ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణ కేంద్రం జలాల్ బాగ్ లోని గాంధీ సెంట్నరీ హై స్కూల్ 1987-88 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి ఎమ్.ఏ.కే పైసల్ ఉచితంగా స్టడీ మెటీరియల్స్,డిజిటల్ క్లాస్ కంటెంట్ ను అందజేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పైసల్ సంగారెడ్డి పట్టణ కేంద్రంలో విదుర పబ్లికేషన్ సహకారంతో గాంధీ సెంట్నరీ పాఠశాలలో నాలుగు లక్షల విలువ చేసే పదవ తరగతి స్టడీ మెటీరియల్స్,డిజిటల్ క్లాస్ కంటెంట్ ను ఉచితంగా అందజేశారు.పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దాదాపు 36 మంది విద్యార్థులకు ప్రాక్టీస్ మేడ్ ఈజీ స్టడీ మెటీరియల్స్ సంబంధించి 7 పుస్తకాలు, టెక్ట్స్ బుక్ మేడ్ ఈజీ కి సంబంధించిన 6 వర్క్ బుక్ లను ఉచితంగా అందజేయడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థికి మొత్తం 13పుస్తకాల చొప్పున రెండు సెట్స్ అందజేయడం జరిగింది. అదేవిధంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల కోసం డిజిటల్ క్లాస్ కంటెంట్ ఉచితంగా అందించారు.ఇలాంటి సేవా కార్యక్రమం తో ముందుకు వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ పైసల్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించిన పాఠశాల యాజమాన్యం.

## తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చారు. మండల పరిధిలోని గండుగులపల్లి క్యాంప్ కార్యాలయంలో జారె ఆదినారాయణ జన్మదినాన్ని నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అయితే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మొదటిగా వారి చేతులతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి జారె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## తాళ్ల రాంపూర్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**తెలుగు వెలుగు ప్రతినిధి:** ( ఏ ర్గట్ల మండలం) ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ లో ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఆటో యూనియన్ అధ్యక్షుడిగా శేక్ కరీం, ఉపాధ్యక్షుడిగా గురువయ్య, కోశాధికారిగా నితిన్, కార్యవర్గ సభ్యులుగా శివ, రసీదు, అబ్బు,రాజేందర్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆటో యూనియన్ నూతన కార్యవర్గ సభ్యులు ఏర్గట్ల ఎస్సై పడాల రాజేశ్వర్ ను కలిసి ఆయన సన్మానించి శాంతి భద్రత విషయంలో ఆటో యూనియన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అధ్యక్షుడు షేక్ కరీం అన్నారు.

## స్వామీజీలను సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** గురు పౌర్ణమి" పురష్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా శృంగవృక్షం నుండి పిఠాపురం స్వయంభువు దత్త క్షేత్రం వరకు (సుమారు 150 కిలోమీటర్ల) పాదయాత్ర చేస్తున్న సాయి దత్త నాగానంద పిఠాధిపతి సాయి దత్త నాగానంద సరస్వతి స్వామిజీని అనపర్తి మండలం లక్ష్మీ నర్సాపురంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిసి సత్కరించారు. మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి స్వామీజీలను సత్కరించి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో భక్తులు, ఎన్ డి ఏ నేతలు పాల్గొన్నారు.

## మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్‌ని కలిసిన తాజొద్దీన్

**కరీంనగర్ టౌన్ జూలై 8:** ఈరోజు హైదరాబాద్ లోని బంజారా హిల్స్ మినిస్టర్ క్వాటర్స్ లో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, జిల్లాలోని ముస్లిం మైనారిటీ లా సంక్షేమం అభివృద్ధి లోన్స్ స్కాలర్ షిప్స్ మొదలగు గురుంచి చెప్పడం జరిగింది, అందులకు వారు సానుకూలంగా స్పందించినారు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్ మీద ఫైర్ అయినారు, కలిసినవారిలో పెద్దపల్లి మైనారిటీ చైర్మన్ ఎస్ కే అక్బర్ అలీ, కాంగ్రెస్ నాయకులు నేహాల్ అహ్మద్, కుంభం రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## భూపాలపల్లిలో 'వంద రోజుల ప్రణాళిక' లక్ష్యం నీరుగారుతోందా?

### - అధికారుల నిర్లక్ష్యంపై ఆరోపణలు

**భూపాలపల్లి, 08:** సుస్థిర పట్టణాభివృద్ధి లక్ష్యంగా భూపాలపల్లి మున్సిపాలిటీలో ఘనంగా ప్రారంభమైన 'వంద రోజుల ప్రణాళిక' ఆచరణలో వెనుకబడుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 'ఒక చర్య-ఒక మార్పు' నినాదంతో జూలై 2న మొదలైన ఈ కార్యక్రమం సెప్టెంబర్ 10 వరకు కొనసాగనుంది. అయితే, మున్సిపల్ ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.ఈ ప్రణాళికలో భాగంగా అనేక కీలక అంశాలను చేర్చారు:**తాగునీటి కనెక్షన్ల ఆన్‌లైన్ నమోదు:** కొత్త, పాత తాగునీటి కనెక్షన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది.**పారిశుద్ధ్యం, డ్రైనేజీల నిర్వహణ:** మురుగు కాలువలు, నాలాల్లో పూడికతీత, మ్యాన్ హోల్స్ మరమ్మతులు, ఓపెన్ డ్రైనేజీల శుభ్రత వంటి పనులు చేపట్టాలి.**ప్లాస్టిక్ నియంత్రణ:** నిషేధిత ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. **హరితహారం, నర్సరీల ఏర్పాటు:** పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో నర్సరీలను ఏర్పాటు చేయాలి. **ప్రజారోగ్యం:** డెంగ్యూ, మలేరియాపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించడం.**వీధి వ్యాపారులకు సహాయం:** వీధి వ్యాపారులను గుర్తించి రుణాలు ఇప్పించడం, కొత్త పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడం. **మౌలిక వసతుల కల్పన:** పార్కుల ఏర్పాటుతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి.అయితే, క్షేత్ర స్థాయిలో ఈ పనులు జరగడం లేదని విమర్శలు వస్తున్నాయి.

## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా పెదపూడి మండలం కైకవోలులో ఆయన విగ్రహానికి చంటి, రమణ, వైసిపి నేతలు పూలమాలవేసి నివాళు లర్పించారు. వైసీపీ నేతలు మాట్లాడుతూ వైయస్సార్ ఆరోగ్యశ్రీ, ఈజ్ రియంబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్తు, 108 వంటి అద్భుతమైన పథకాలు, సేవలు అందించిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంబంధిత దుర్గాప్రసాద్, పార్టీ పెదపూడి మండల కన్వీనర్ గుత్తుల రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, సర్పంచ్ మాధవి లతా శ్రీనివాస్ (గంద్రేడు), మార్ని వెంకటరావు, పంపన రమణ, వందే సతీష్, యేసు,ఉడతా రాజు, గణేష్ ఇతర వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరపురాని మహానేత వైయస్ఆర్ : మాజీ ఎమ్మెల్యే “సత్తి”





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి మంగళవారం పెదపూడి మండలం గొల్లల మామిడాడలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు రాజసం నేర్పిన మహానాయకుడు,సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా నడిపించిన ప్రజానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైయస్ఆర్ అంటే కేవలం ఒక నాయకుడు కాదు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహనీయుడని పేర్కొన్నారు. దీనికి ముందు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి వైయస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి , ఎంపీపీ కేతా తులసి శ్రీనివాస్, పెదపూడి మండల పార్టీ కన్వీనర్ గుత్తుల రమణ, అద్దంకి ముక్తేశ్వరరావు,మండ రాజారెడ్డి, నాగమల్లి వీరభద్రరావు నల్లమిల్లి విజయ రెడ్డి, శ్రీ వెంకటరెడ్డి , సాంబత్తుల చంటి, మహిళ కార్యకర్త ప్రమీల, సుందరపల్లి సుధాకర్, కోసూరి వాసు, ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన్నన్ మోల్ సాబ్‌కి అంజయ్య యాదవ్ పరామర్శ

**షాద్ నగర్, జులై 08:** షాద్ నగర్ పట్టణం నెహ్రూ నగర్ కాలనీ మోల్ సాబ్ మన్నన్ గారి సతీమణి మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్... వారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, నాయకులు జామీ, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్ తదితరులు ఉన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ప్రతీ పేదవాడి గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి వైయస్ఆర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖరరెడ్డి 76 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ లు కట్ చేసి, వైయస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన, అనంతరం రక్తదాన శిబిరంలో, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఎన్నికల్లో ఓటమి ఎరుగని మహానేత అని, రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని బలంగా నమ్మిన రైతు జన బాంధవుడు అని, ఆయన హయాంలోనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అమలు చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. 2003 లో రాష్ట్ర వ్యాప్తంగా మండుటెండలో దాదాపు 1450 కిలోమీటర్లు పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, పాద యాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, నిరుపేదల ఆరోగ్యం



కోసం ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు,పేద విద్యార్థులకు ఫీజు రీయంబర్సుమెంటు, రైతులకు రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని దక్కించుకున్నారని అన్నారు. ఆయన పేదల సంక్షేమమే లక్ష్యంగా తన ఆఖరి శ్వాస వరకు పరితపించిన జన హృదయ నేత అని, తను భౌతికంగా లేకపోయిన ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఏకైక వ్యక్తి డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాల అడుగుజాడల్లో ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కార్పోరేటర్ దండుగుల యాదగిరి, ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి



సతీష్ రెడ్డి, సంజీవ్ రావు, గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, జస్వంత్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, గూడెపు నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు జ్యోతి, స్వరూప గౌడ్, బండి సుధ, రేష్మా, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, మధు గౌడ్, మేకల రమేష్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, అరవింద్ రెడ్డి, మాట్టే ప్రసన్న, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు రజిత, భారతమ్మ, గుండా జ్యోతి, ఏఎంసి డైరెక్టర్లు ఫణికుమార్, జమీల్, అరుణ్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, కరుణాకర్ నాయుడు, కొప్పిశెట్టి దినేష్, మధు మోహన్, అనిల్ యాదవ్, సుంకన్న, విట్టల్ రెడ్డి, భరత్, పొడుగు అప్పారావు, మహేందర్, పల్లపు వేణు, కొండల్ రెడ్డి, జహింగిర్, జిట్టా సునీల్ యాదవ్, మేకల మైకేల్, అక్బర్, శేఖర్ గజానంద్, కలికోట మహేష్, బాల్ రాజ్, శంకర్, జల్లా శివ, నజీర్, జిబిన్, బాలయ్య పాల్గొన్నారు.

# సీఎం నియోజకవర్గంలో ఒక న్యాయం.. మాకో న్యాయమా

**● రైతులకు రూ.70 లక్షలు, 300 గజాల స్థలం కేటాయించాలి ● రైతులను భయపెట్టి సంతకాలు చేయించొద్దు ● ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండానే అధికారులు ఎలా నిర్ణయాలు ● భూమి రికార్డుల్లో పేర్లు ఎలా మారాయి విచారణ జరిపించాలి ● బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ● బాధిత రైతులతో కలిసి ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేత**

**గుమ్మడిదల:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోని సర్వే నంబరు 109లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులకు ఎకరాకు 70 లక్షలు, 300 గజాల స్థలం, ఇల్లు ఇస్తున్నారు. అదే న్యాయం మా గుమ్మడిదల రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నాం” అని ఆయన నిలదీశారు. మంగళవారం రైతు సంఘాల నాయకులు బాధిత రైతులతో ఎమ్మార్వో పరమేశంను కలిసి వినతిపత్రం సమర్పించిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు.**బీఆర్ఎస్ హయాంలో 600 గజాల స్థలం హామీ** “గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఈ భూమిని ఇండస్ట్రియల్ పార్క్‌కి కేటాయిస్తామని అన్నారు. అప్పుడు రైతులకు 600 గజాల స్థలం ఇస్తామని చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పటికీ రైతులకు



1000 గజాల స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశాం. రైతుల పక్షాన నిలబడ్డామని అన్నారు. బాధిత రైతులకు 70 లక్షల నష్టపరిహారం, 300 గజాల స్థలం కేటాయించాల్సిందే.ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంలో రైతులకు ఎకరాకు 70 లక్షలు, 300 గజాల స్థలం, ఇల్లు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇదే తరహాలో మా గుమ్మడిదల రైతులకు కూడా న్యాయం జరగాలి. మేము రాజకీయాల కోసం కాదని, రైతులకు అండగా నిలబడటానికే పోరాటం చేస్తున్నామని స్పష్టం చేస్తున్నాం. ఇతర పార్టీల నాయకులు కూడా రైతులకు మద్దతుగా నిలవాలని కోరారు. **రైతులను భయపెట్టి సంతకాలు చేయించొద్దు** కొంతమంది స్థానిక నాయకులు కొంతమంది రైతులను తీసుకెళ్లి జిల్లా కలెక్టర్‌ను కలసి సంతకాలు చేయించుకున్నారు. ఇది న్యాయమా భూములు స్వాధీనం చేసుకునే సమయంలో ఎలా సమావేశాలు పెట్టారో... ఇప్పుడూ అలాగే రైతుల అభిప్రాయాలను తీసుకుని, నష్టపరిహారం వివరాలు స్పష్టంగా తెలియజేయాలి. రైతులను భయపెట్టి సంతకాలు చేయిస్తే ఊరుకోం. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. **ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండానే అధికారులు ఎలా నిర్ణయాలు** రైతులకు నష్టపరిహారం కేటాయింపు విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లకుండానే అధికారులు ఎలా నిర్ణయాలు తీసుకుంటున్నారు గతంలో నియోజకవర్గ స్థాయిలో వచ్చిన భూ సమస్యలకు ఎమ్మెల్యే న్యాయం చేశారు. ఈ విషయాన్ని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని అన్నారు. **భూమి రికార్డుల్లో పేర్లు ఎలా మారుతున్నాయి** సర్వే నంబరు 109లో అసలైన అర్హుల పేర్లు తొలగించి, ఓ నాయకుడు తన పేరును ఎలా నమోదు చేయించుకున్నాడో ప్రజలకు తెలియజేయాలి. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరిపించాలని గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. బాలకృష్ణారెడ్డి, మద్దుల బాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, నారాయణ యాదవ్, బీరప్ప, శ్రీకాంత్ గౌడ్, పెంటయ్య, మహిళలు,రైతులు పాల్గొన్నారు.

# కలం కన్నీటి చుక్కలు రాలుస్తూ ఒరిగిపోయింది

కదిలించే కథనాలను రాసే కలం కన్నీటి చుక్కలను రాల్చుతూ ఒరిగిపోయింది. కుటుంబం దిక్కులేనిది అయింది. యాజమాన్యాలు, ప్రభుత్వాలు చేతులెత్తేశాయి. జై కొట్టిన జనాలు నాలుగు సంతాప సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి చేతులు దులుపుకున్నాయి.జర్నలిస్టుల జీవితాలు గాలిలో దీపాలు. భరోసా.. భద్రతలేని ఉద్యోగాలు. భార్యల మీద ఈసమెత్తు బంగారం ఉండదు. అద్దె ఇల్లు.. చనిపోతే శవాన్ని ఎక్కడ ఉంచాలో తెలియని దుస్థితి. సిరిసిల్ల టీవీ9 రిపోర్టర్ ప్రసాద్ శనివారం ఉదయం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన కుటుంబ పరిస్థితి చూస్తే గుండె తరుక్కుపోతుంది. ఇద్దరు అమ్మాయిలు చదువుకుంటున్నారు. ఒక బాబు ఉన్నాడు. వీరి భవిష్యత్ ఏంటో ఆలోచిస్తేనే బాధనిపిస్తుంది. సొంత ఇల్లులేదు. సొంత ఊళ్లో జాగలేదు. సిరిసిల్లలో అద్దె ఇంట్లో జీవనం సాగించిన ఆయన శవం బంధువుల ఇంటికి తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వాహించాల్సిన పరిస్థితి. కొడుకు మృతదేహం వద్ద తల్లి రోదిస్తూ ‘కొడుకా ఒక్క రూపాయి సంపాదించుకోలేదు. పూల దండలు సంపాదించుకుంటున్నవారా? కొడుకా.. నీ పిల్లల బతుకు ఏం



కావాలిరా.. మాకు అగ్గి పెడుతావనుకుంటే.. మేం నీకు అగ్గిపెట్టాల్సి వస్తుంది కొడుకా..’ అంటూ ఏడుస్తుంటే గుండె తరుక్కుపోయింది. జర్నలిస్టు మిత్రులు వృత్తిపరంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. దిక్కుతోచక తనువు చాలిస్తున్నారు. పాత్రికేయ మిత్రులు, నెలవారీ జీతంలేని జర్నలిస్టులు ఆలోచించాలి. ఇతర ఉద్యోగాలు లేదా వ్యాపారాల్లోకి మారిపోవాలి . భార్యాపిల్లల్ని కాపాడుకోవాలి. జర్నలిజం తిండి పెట్టదని తెలుసుకోండి. ఆ ఊబి నుంచి బయటికి వచ్చి స్వయం శక్తితో జీవించేందుకు ప్రయత్నించండి. కాసింత గౌరవమైన మిగులుతుంది. కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రాయచోటి జులై 08:-** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నివాసం ఉంటున్న సురేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రోసిరెడ్డి ఆర్థిక సహాయంతో చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు.అనంతరం దాత రోసిరెడ్డి మాట్లాడుతూ నా కుమారుడు సురేష్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే చిత్తూరు రోడ్డు మార్గాన గుడిసెలలో నివసించే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని, అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలొ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ పి ఎస్ హరినాథ్ రెడ్డి,రీజనల్ ఛైర్మన్ లయన్ షేక్ మహమ్మద్,ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ర,మాజీ అధ్యక్షుడు లయన్ శివారెడ్డి,కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్,దాత కుటుంబ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుక

- బుక్స్ పంపిణి చేస్తున్న వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు డి వి శశికాంత్ రెడ్డి



**తొండూరు జూలై 08:-** తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బతికి ఉన్న బడుగు బలహీన వర్గాల కు అతీతమైన మహోన్నతమైన వ్యక్తి మన దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుక సందర్బంగా ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ ఆదేశాల ప్రకారం తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు , పలక, పెన్నులు, పెన్సిల్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కడప జిల్లా వైస్సార్సీపీ వైస్ ప్రెసిడెంట్ డి వి శశికాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా డి వి శశికాంత్ రెడ్డి మాట్లాడుతు డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్బంగా ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్, పలక, పెన్నులు, పెన్సిల్ మరియు వారికి అవసరం అయినటువంటి వస్తువులను పంపిణి చేయడానికి ముఖ్య అతిధులుగా నన్ను ఆహ్వానించినటువంటి ఊడవగండ్ల గ్రామ సర్పంచ్ దాసరి ప్రతిమ మరియు పాఠశాల ఉపాధ్యాలకు గ్రామ పెద్దలకు ధన్యవాదములు తెలియ చేయడం జరిగింది.

# ముస్తూరు కిరాణా షాప్‌లో అగ్నిప్రమాదం... రూ లక్షలు నష్టం




**ఉరవకొండ జులై 08:-** ఉరవకొండ మండలం చిన్న ముస్టురు గ్రామం లో బీసీ కాలనీ లో బీజేపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు రమేష్ కిరాణా షాప్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది సోమవారం అర్ధరాత్రి 11:30 సమయం లో విద్యుత్ షర్ట్ సర్కుట్ ధ్వరా వైరు షార్టజ్ వల్ల నిప్పులు చెలరేగి షాప్ లో ఉన్న మొత్తం సరుకు కాలిపోవడం జరిగింది, గాఢ నిద్ర లో ఉన్న స్థానికులు పొగలు రావడం తో గమనించి మంటలను అదుపు చేయడం జరిగింది, మొహరం పండుగ నేపధ్యం లో అధిక సరుకు షాప్ లో ఉండటం వల్ల మొత్తం కాలిపోవడం జరిగింది దాదాపు 2 లక్షలు ఆస్తి నష్టం జరిగింది దేని పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం అందించాలి అని కోరడం జరుగుతుంది.

# అంగన్వాడీల ఆధ్వర్యంలో హరిత అనంత

- ప్రతి అమ్మ మొక్కలు నాటాలని పిలుపు
- చెట్లు వానలకు ప్రతిరూపాలు
- జిల్లా కలెక్టర్ థామస్ మన్రో బాటలో అంగన్వాడీలు

**ఉరవకొండ జూలై 08:-** విడపనకల్ మండల పరిధిలోని చీకలగురికి రెండవ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం హరిత అనంత కార్యక్రమాన్ని నిర్వహించారు. సిడిపిఓ శ్రీదేవి సూపర్వైజర్ పుష్ప ఆదేశానుసారం ప్లాంట్ ఫర్ మదర్ పేరిట పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత తొలి జిల్లా కలెక్టర్ థామస్ మన్రో రావు జిల్లాలో అప్పట్లో చింతవనాలు,తోపులు మొక్కలు విరివిగా నాటిన ఘనత దక్కుతుందన్నారు. చెట్లు వానలకు ప్రతిరూపాలన్నారు. జిల్లా అంతట ప్రతి అమ్మ ఒక మొక్కను పెంచాలని పిలుపునిచ్చారు. నానాటికి వాహన కాలుష్యం వాయు కాలుష్యం అధికమిస్తోందన్నారు. తద్వారా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నివారణ చర్యల్లో భాగంగా ప్రతి తల్లి మొక్కలు పెంచితే స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల అవుతోందని తద్వారా రోగాలను దూరం చేయవచ్చునని ఆశాభావం అంగన్వాడీలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి జులై 08:-** నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు సూచించారు. మంగళవారం అన్నమయ్య జిల్లాలో పోలీసు సిబ్బందికి, ప్రత్యేక వైద్య పరీక్షల శిబిరం ప్రారంభమైంది. ఇందులో సిబ్బందికి 15 రకాల వైద్య పరిక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్, కోయ ప్రవీణ్, సూచనలతో, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, పర్యవేక్షణలో నేడు జిల్లా వ్యాప్తంగా పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నిరంతరం విధులు నిర్వర్తించే పోలీసులకు ఆరోగ్యం, శ్రేయస్సు అత్యంత ముఖ్యమైనవని, వైద్య పరీక్షల ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చు. ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుంది. శారీరక ఆరోగ్యంతో పాటు, పోలీసు సిబ్బంది మానసిక ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. పని ఒత్తిడి, భావోద్వేగాల అణచివేత, కుటుంబ సమస్యలు వంటివి మానసిక ఒత్తిడికి దారితీస్తాయి. ఆరోగ్యంగా ఉన్న సిబ్బంది మాత్రమే తమ విధులను సమర్థవంతంగా, ఉత్సాహంగా నిర్వర్తించగలరు. క్రమం తప్పకుండా జరిగే వైద్య పరీక్షలు సిబ్బంది ఆరోగ్యాన్ని పర్యవేక్షించబడతాయి. పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన వారు వార్షిక ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండటానికి సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి వాటి ప్రాముఖ్యతను గురించి తెలిపారు. యోగా, ధ్యానం వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలని ప్రోత్సహించారు. పని ఒత్తిడి, ఇతర సమస్యల వల్ల మానసిక ఇబ్బందులు ఎదురైతే వెనుకాడకుండా కౌన్సెలింగ్ తీసుకో వాలని, తోటి సిబ్బంది, కుటుంబ సభ్యుల మద్దతు పొందాలని సూచించారు. పోలీస్ వెల్ఫేర్ ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య బీమా పథకాలు వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఏ చిన్న ఆరోగ్య సమస్య ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆదేశించారు. కేవలం సిబ్బంది ఆరోగ్యం మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే సిబ్బంది మనశ్శాంతిగా విధులు నిర్వర్తించగలరని గుర్తుచేశారు. క్రమం తప్పకుండా బి.పి, బ్లడ్ షుగర్, గుండె, కిడ్నీ సంబంధిత పరీక్షలు చేయించుకోవాలన్నారు. పోలీసు అధికారులతో పాటు గా.. సివిల్ పోలీసులు, ఏఆర్ పోలీసులు, పోలీసు కార్యాలయ సిబ్బంది, హోంగార్డులు ప్రతి ఒక్కరూ మెడికల్ చెకప్ చేయించుకోవాలని ఆదేశించారు.

# మహిళలను కించపరచడం మానుకోండి

- వైసీపీ నాయకులపై మంత్రి సవిత ఫైర్
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై ఆగ్రహం
- తక్షణమే ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- తల్లిని, చెల్లెళ్లు గౌరవించని వ్యక్తి జగన్
- రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు సరికాదు : మంత్రి సవిత



**కడప జూలై 08:-** ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కించపరిచేలా అసభ్యకరంగా మాట్లాడిన వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత డిమాండ్ చేశారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీ రెడ్డితో కలిసి మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. జగన్ కు, వైసీపీ నాయకులకు మహిళలంటే గౌరవం లేదని, చులకనగా చూస్తున్నారని మండిపడ్డారు. సొంత తల్లిని, చెల్లిని ఆస్తుల కోసం ఇంటి నుంచి గెంటేయడమే కాకుండా కోర్టుకు ఈడ్చిన ఘనుడి జగన్ రెడ్డి అని అన్నారు. బాబాయ్ కూతురు, మరో చెల్లెలు సునీతను కూడా ఏడిపిస్తున్నాడన్నారు. ఇంట్లో ఆడవాళ్లను గౌరవించని జగన్.. రాష్ట్రంలో ఇతర మహిళలను ఏం గౌరవిస్తాడని అన్నారు. జగన్ సహా వైసీపీ నాయకులు సైతం రాష్ట్రంలో మహిళలపై నోరు పారేసుకుంటున్నారన్నారు. నిన్నటికి నిన్న అమరావతి రాజధాని మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా మాట్లాడిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. నేడు మహిళా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి నోరు పారేసుకోవడం దారుణమన్నారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఆరోపణలు చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలను దేవతలుగా పూజించే దేశంలో ఇటువంటి దిగజారుడు మాటలు మాట్లాడడం బాధాకరమన్నారు. తక్షణమే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి వైసీపీ నాయకుడు ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ సతీమణి భారతీరెడ్డిపై పోస్టర్ వేశాడని ఐటీడీపీ కార్యకర్తను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, ఆయనపై కేసు కూడా నమోదు చేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాజకీయాలకతీతంగా మహిళలను తాము, తమ ప్రభుత్వం గౌరవిస్తుందని తెలిపారు. మహిళలను కన్నీరు పెట్టిస్తే రాజకీయంగానే కాకుండా నైతికంగా పతనమవ్వడం ఖాయమన్నారు. మహిళలను ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. ఎమ్మెల్యే మాధవీ రెడ్డి మాట్లాడుతూ, మహిళలను కించపరచడమే లక్ష్యంగా వైసీపీ ఆవిర్భవించిందన్నారు.

# ఆది నుండి వెన్నుపోటు దారుడ ఎవరంటే అందరికీ తెలుసు

- వెన్నుపోటు బ్రాండ్ కలిగి ఉన్న ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు



**పత్తికొండ జులై 08:-** ఆది నుండి వెన్నుపోటు దారుడ ఎవరంటే అందరికీ తెలుసు అని, వెన్నుపోటు బ్రాండ్ కలిగి ఉన్న ఏకైక ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని వైఎస్ఆర్సిపి కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎస్ వి మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా పత్తికొ ండలో నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి అధ్యక్షతన పత్తికొండ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం గోపాల్ ప్లాజా లో నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండల కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశానికి హాజరయ్యారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వైసిపి నాయకులు నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ, కార్యకర్తల్లో భయాన్ని సృష్టించాలని చూస్తుందని వైసిపి నేతలు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని జగనన్నకు తోడుగా, పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను ఎండగొట్టేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నేతలు సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప-గడపకు వెళ్లి బాబు ఇచ్చిన పథకాలు అమలు చేశారా లేదా అన్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని నేతలు పిలుపునిచ్చారు. బాబు చేసిన మోసాన్ని ప్రజలకు వివరిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా టిడిపి నాయకులు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు.ఎమ్మెల్సీ మధుసూదన్ మాట్లాడుతూ అధికారం కోసం చంద్రబాబునాయుడు ప్రజలను హామీలతో మోసం చేశారన్నారు.వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారు మాట్లాడుతూ గత వైఎస్సా ర్సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి పేదల ఇళ్లకు నవరత్నాలు చేర్చారన్నారు.కర్నూలు జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు ఆలూరు శశికళ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైసీపీ నాయకుల మీద అక్రమ కేసులు బనాయిస్తున్నారని పథకాలను అమలు చేయకుండా ప్రజలను డైవర్ట్ చేస్తున్నారని రోజురోజుకీ అరాచకాలు మితిమీరుతున్నాయని అన్నారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేదాకా ప్రజల తరఫున పోరాడుతామన్నారు. అనంతరం 'చంద్రబాబు ష్యూరిటీ.మోసం గ్యారెంటీ' పేరుతో క్యూర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్మార్టు ఫోన్ ద్వారా కూటమి ఇచ్చిన హామీలు ఎన్నీ ఎగ్గొట్టినవి ఎన్ని అనేది చూసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి ,పత్తికొండ నియోజకవర్గం ఎంపీపీ లు, జడ్పిటిసిలు,మండల కన్వీనర్లు, రాష్ట్ర అనుబంధ సంఘాల నాయకుల,జిల్లా కమిటీ నాయకులు,అనుబంధ సంఘ జిల్లా కమిటీ నాయకులు, పత్తికొండ నియోజకవర్గం అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల కమిటీ నాయకులు, మండల అనుబంధ సంఘాల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మనసున్న మారాజు, పేదల పక్షపాతి వైయస్సార్

● విడపనకల్లో ఘనంగా

వైయస్సార్ జయంతి వేడుకలు



**ఉరవకొండ: జులై 08:-** విడపనకల్లు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76వ వైయస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మనసున్న మారాజు,పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల పక్షపాతి దివంగత నేత డాక్టర్ వైయస్సార్ అని,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్‌మెంట్,రైతులకు ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో ప్రజాకర్షక పథకాలను తీసుకొచ్చిన వైఎస్సార్ కొన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్య సీఎం అయ్యారని కొనియాడారువైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి,దివంగత నేతకు జోహార్లు కొడుతూ,కేక్ కటింగ్ చేసి,ఆయన స్మృతులను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పవతి భీమిరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుబ రమేష్,మండల ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర,వైసీపీ సీనియర్ నాయకులు కరణం భీమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యాన పంటలతో రైతులకు అదిక లాబాలు

- ఎంపీడీఓ విజయభాస్కర్



**బొమ్మనహాళ్ జూలై 08:-**ఉద్యాన పంటలు సాగుతో,రైతులు అధిక లాభాలు సాదించవచ్చు,అని బొమ్మన హాళ్ ఎంపీడీఓ విజయభాస్కర్ అన్నారు, మండలంలోని,దర్గా హొన్నూరు గ్రామానికి,చెందిన వంద్రప్ప అనే రైతుకు,చెందిన ఒక ఎకరం పొలంలో,మంగళవారం మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం,కింద సపోట చెట్లు పెట్టించారు,ఉద్యాన పంటలు పండించే రైతులకు,రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సబ్సిడీలు కల్పిస్తోందని,ఎంపీడీఓ తెలిపారు. మండలంలో రైతులు ఉద్యాన పంటలపై దృష్టి సారిస్తే మంచి దిగుబడులు పొందే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముక్కన్న, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, అధికారులు,తదితరలు పాల్గొన్నారు,

# రైతు సేవా కేంద్రాలను సంప్రదించండి



**యాడికి, జులై 08 :-** యాడికిమండల కేంద్రమైన యాడికిలోఅన్నదాత సుఖీభవ పథకం కొరకు రైతు సోదరులు తమకు పథకం వర్తిస్తుందో లేదో తెలుసుకొనుటకు రైతు సేవ కేంద్రంలో గాని అంతర్జాలంలో గాని తెలుసుకోగలరు. ఒకవేళ మీరు ఈ పథకానికి అర్హులు అయ్యుండి కూడా అంతర్జాలంలో అనర్హులు అని ఉన్నట్లయితే రైతు సేవా కేంద్రంలో ఆన్లైన్లో మీరు అర్జీలను పెట్టుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించి ఉన్నది కావున ప్రతి ఒక్క రైతు కూడా అన్నదాత సుఖీభవ పథకం సంబంధించి మీ స్థితిని తెలుసుకొని అర్జీలు పెట్టుకోగలరని ప్రభుత్వమిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మండల వ్యవసాయాధికారి మహబూబ్ బాషా తెలిపారు.

# సుపరిపాలనలో తొలి అడుగు చంద్రబాబు పాలనకు ప్రశంసల జల్లు: గాజుల ఖాదర్ బాషా



**రాయచోటి జులై 08:-** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచన మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం 115వ బూత్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ దీపం పథకంలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నటువంటి దేశంలోనే ఏకైక ప్రభుత్వంకూటమి లప్రభుత్వం అని తెలిపారు గతంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగానే దీపం పథకం 1.0 అని పెట్టి మహిళా మణులు వంటింట్లో పడుతున్నటువంటి ఇబ్బందులు గ్యాస్ సిలిండర్లు ద్వారా తీర్చార ని మరలా మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబునాయుడు గతంలో ఏదైతే సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారో ఆ హామి నిలబెట్టుకుంటూ దీపం 2.0 పథకం అమలు చేస్తున్నారని గాజుల ఖాదర్ భాష తెలిపారు. 115వ బూతులోని ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మాకు సిమెంటు రోడ్లు నిర్మించారని వైసీపీ ప్రభుత్వంలో ఎటువంటి సహాయము పొందలేదని తెలిపారు వైసిపి కౌన్సిలర్లు కూడా ఎవరో మాకు తెలియదని వారి ముఖాలు కూడా చూడలేదని తెలుపుతున్నారు తెలుగుదేశం ప్రభుత్వం పై నమ్మకం ఉండాదని వైసీపీ నాయకుల పై నమ్మకం లేదని రాంప్రసాద్ రెడ్డి పై నమ్మకంతో రాయచోటి శాసనసభ్యులు గా గెలిపించుకున్నామని మరియు మంత్రి పదవి ఇచ్చినందుకు కూడా ఎంతో సంతోషంగా ఉన్నామని రాయచోటి నియోజకవర్గం తప్పకుండా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషితో రాయచోటి తప్పకుండా అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరి ప్రజల నోటి నుండి వస్తున్న మాట ఇదే అన్నారు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మాజీ వీరభద్ర స్వామి కమిటీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు సగీరీ ఆసిఫ్ రమణ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా సైనిక్ అధికారికి ఘనసన్మానం

● జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వి. రావు.




**కడప జూలై 08:-** నూతనంగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలను స్వీకరించిన వి భక్తవత్సల రెడ్డి ని జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ సైనిక బోర్డు మెంబర్ కేవీ రావు పూలదండను వేసి, దుశ్యాలతో ఘనంగా సత్కరించారు అనంతరం ఇక్కడ ఇంచార్జ్ గా పనిచేస్తున్న సైనిక్ అధికారి ఎండి రజాక్ ఖాన్ చిత్తూరు సైనిక వెల్ఫేర్ సూపర్ డెంట్ గా బదిలీ అయిన రజాక్ ఖాన్ ను పూలదండలతో, దుశ్యాలవతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి వి భక్తవత్సల రెడ్డి మాట్లాడుతూ విజయవాడ హెడ్ ఆఫీస్ లో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఉన్న నన్ను కడపకు బదిలీ పై మంగళవారం బాధ్యతలు స్వీకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని సైనికులకు సంబంధించి సమస్యల పట్ల ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని వి భక్తవత్సల రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనిక సంఘం ఉపాధ్యక్షులు ఎన్ పుల్లయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి వి గోవర్ధన్ రెడ్డి, ట్రెజరర్ కే ఓబులేసు, మాజీ సైనిక సంఘం నాయకులు పి శివశంకరరావు, జి రమేష్, ఎం బలరాం, లతోపాటు సైనిక వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్,విగ్రహానికి,నివాళు లర్పించిన మండల సీనియర్ నాయకులు,టీ.కేశవరెడ్డి

**బొమ్మనహాళ్ జూలై 08:-**మాజీ ముఖ్యమంత్రి,డాక్టర్, వై,యస్,రాజశేఖర్ రెడ్డి,76 వ జయంతి సందర్భంగా,స్థానిక కనేకల్ మండల కేంద్రం నందు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో, దిగంగత మహానేత,డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, పూలమాల వేసి నివాళులు అర్పించిన,కనేకల్ మండల, సీనియర్ నాయకులు,టి.కేశవరెడ్డి, ఈ సందర్భంగా,సీనియర్ నాయకులు,టి.కేశవరెడ్డి, మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్య, వైద్యం,వ్యవసాయంలో,విద్యార్థులకు,ఫీజు రియంబర్స్ మేంట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో, మరియు జలయజ్ఞంలంతో మరెన్నో పథకాలతో ప్రజల పక్షపాతిగా పాలన సాగించారని,భావి తరాల నాయకులకు పరిపాలన ఎలా చేయాలి,అని ఒక ఉదాహరణగా నిలిచారని,ఆ మహనీయుడి జయంతి సందర్భంగా వారిని స్మరిస్తూ,మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి,తండ్రి అడుగుజాడల్లో నడిచి,వారి ఆశయాలను ప్రజా నాయకుడిగా, ముందుకు తీసుకు వెళ్ళారని, భవిష్యత్తులో కూడా తప్పకుండ ప్రజలకు మేలు చేసే నాయకుడిగా ఉంటారని,మండల సీనియర్ నాయకులు,టీ.కేశవరెడ్డి తెలియజేసారు,ఈ కార్యక్రమంలో బూత్ కన్వినర్లు,పెద్ద దేవర అన్వర్, సాదత్,ఎల్లప్ప రెడ్డి,లోకేష్ రెడ్డి, ఎంపీటీసీ,వన్నూరుసాబ్, నాయకులు, ఖలందర్,టైగర్ బాషా, అజ్మతుల్ల,వీరేష్,హనుమంత రావు పెద్ద దేవర గౌస్,కొత్తపల్లి ఆనంద్ రెడ్డి,నేసేపేట రఘు,వన్నూరి, కొట్టాలు వన్నూరుస్వామి, ఫారూఖ్,జేవి,నాగార్జున,జిరాక్స్ వన్నూరు స్వామి,ఎచ్.కుమార్, ఎచ్.మరియప్ప,తదితర అభిమాన నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు,



# పండగ వాతావరణాన్ని తలపించేలా వైఎస్సార్ జయంతి వేడుకలు



**గాలివీడు జులై 08:-** గాలివీడు బస్టాండ్ లో వైయస్ఆర్ విగ్రహం వద్ద ఘనంగా 76వ జయంతి వేడుకలు, జరుపుకున్నారు. రైతే దేశానికి వెన్నెముక అని నమ్మి.. వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన చరిత్ర వైఎస్ఆర్ ఫ్యామిలీకే చెందింది. కష్టం ఏదైనా వైఎస్ ఫ్యామిలీ అండగా నిలుస్తుందనే భరోసాని అన్నదాతల్లో నింపగలిగారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న మనసు గెలవడం కంటే పెద్ద విజయం ఉంటుందా అనేది ఆయన నిరూపించారు. గాలివీడులో మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. గాలివీడు బస్టాండ్ నందు వైఎస్ ఆర్ విగ్రహం వద్ద దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన విగ్రహానికి భారీ గజమాల తో సత్కరించి, కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అవులభూషణ్ రెడ్డి, ఎస్ ఖాదర్ మొహియుద్దీన్, చిన్నవుల చిన్నపరెడ్డి, చిన్నారెడ్డి, వేంకటాద్రి, కమసాని కేశవరెడ్డి, రామాంజులరెడ్డి, ఉమా ప్రభాకర్, బ్రహ్మానంద రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, పి విశ్వనాథ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్ శ్రీనివాసులు, నగేష్, కరుణాకర్ రెడ్డి, దాసరి మధుసూధన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, భూపతి రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, నిజాముద్దీన్, సమీర్ వేంపల్లి, పరుశురాం, అమీన్, హోటల్ నాయుడు, జాఫర్ రెడ్డి, అంజాద్ భాష, హర్షవర్ధన్ రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ పాపులర్ శివారెడ్డి, వైఎస్ఆర్ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# మహానేతకు ఘన నివాళి

● వైయస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు



**కడప జూలై 08:-** రైతు బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆరోగ్యశ్రీ ప్రదాత కార్మిక జీవితాల్లో వెలుగును నింపిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జాషువా, నగర అధ్యక్షులు నాగరాజు లు చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి వైయస్సార్ టి యు సి జెండా దగ్గర కార్మికుల సంక్షేమంలో భారీ కేక్ కట్ చేసామని తెలిపారు. కార్మికులకు కనీస వేతనాలు ఇచ్చి వారి జీవన విధానాన్ని మార్చి వేశారని కొనియాడారు. అనంతరం తండ్రి అడుగుజాడల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ప్రస్థానం పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలన్నిటిని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమలు చేయడం జరిగిందన్నారు కార్మికులకు ఏ కష్టం వచ్చినా వెనుదన్నుగా వైసీపీ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇప్పటికీ యావత్ కార్మికుల లోకమంతా వైసిపి వెంటా నడుస్తుందని తెలిపారు. కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత తమదేనన్నారు. నిరంతరం కార్మికుల సంక్షేమానికి కృషి చేయడంలో వైయస్సార్ టి యు సి అగ్రభాగాన నిలుస్తుంది అన్నారు. ఈ సంపత్, బాబు, ఆటో కార్మికులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ అలసత్వం

● ఉన్నత చదువులకు ప్రతిభంధకం



**ఉరవకొండ జులై 08:-** గిరిజన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఆలసత్వం కారణంగా గిరిజన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళగా సతమతమవుతున్నారని చదువుకున్న కళాశాలలో ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని దాంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపిస్తూ మంగళవారం అమరావతి లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రతిభా భారతి అడిషనల్ డైరెక్టర్ సరస్వతికి వినతి పత్రం సమర్పించడం అయినది ఈ సందర్భంగా సంఘం నాయకులు ఎస్.కె సుబ్ర హ్మణ్యం నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల లో తీవ్ర జాప్యం చేయడం మూలంగా గిరిజన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మారు మూల మారుమూల గిరిజన ప్రాంతాలలో విద్యార్థుల తల్లిదండ్రులు కూలీనాలీ చేసి బాలికల చదువుల కొరకు అనేక ప్రయాసలు పడి చదివిస్తున్నారని అలాంటిది వారి యొక్క భవిష్యత్తు అంధకారంలో పడడం బాధాకరమైన విషయం ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసి బాలికల భవిష్యత్తును కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు ప్రభు త్వం గిరిజన శాఖ మంత్రి విద్యాశాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని గిరిజన బాలికలు చదువు కుం టున్న కళాశాల సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సర్టిఫికెట్లు విద్యార్థులకు ఇచ్చేలాగా చర్యలు చేపట్టాలని కోరారు వారు చదువుకున్న చదువుకు సర్టిఫికెట్లు ఇచ్చినట్లయితే ఉన్నత చదువు లకు ఉద్యోగ అవకాశాలకు ఉపయోగపడే అవకాశం ఉంది అలా కాకుండా ఏళ్ల తరబడి ఫీజులు చెల్లించక అంతరాయం కల్పించడంతో నిరాశ చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరిచి గిరిజన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించి వారి భవిష్యత్తుకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు

# అధైర్య పడకండి తోడుగా నేనుంటా...

- అన్యాయం జరిగితే న్యాయ పోరాటం చేద్దాం
- ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా
- ఎప్పుడైనా మీ సమస్యలు నాతో చెప్పుకోవచ్చు
- ప్రజా దర్బార్‌లో వైఎస్ జగన్

**పులివెందుల జూలై 08:–** అధైర్య పడకండి నీకు నేను తోడుగా ఉంటాను, సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది మనమేనని , న్యాయం కోసం పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి , వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా దర్బారులో వైసీపీ శ్రేణులకు తెలిపారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పట్టణం లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకు పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. చక్రాయపేట మండలంలోని గండి క్షేత్రం పునర్నిర్మాణ పనులు 95 శాతం పూర్తి అయ్యాయని మిగిలిన ఐదు శాతం పనులు నిలిచిపోవడం జరిగిందని ఆలయ చైర్మన్ కృష్ణ తేజ వైఎస్ జగన్



దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రజల, వైసీపీ శ్రేణుల సమస్యలను ఓపిగ్గా వింటూ , చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసా ఇచ్చారు. ప్రజలు ఈ సందర్భంగా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయపరంగా ముందుకు వెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు వెళ్లాలన్నారు. సాయంత్రం మూడు గంటల కు హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకి బయలుదేరి వెళ్లిపోయారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసేందుకు రాయలసీమ జిల్లాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. మునుపు ఎన్నడూ లేని విధంగా ప్రజలతో గడుపుతుండడంతో ఆయన కలిసేందుకు భారీగా జనం




తరలివచ్చారు. వైసీపీ ముఖ్యనేతలతో ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ చర్చించారు. రాయలసీమ జిల్లాలోని పలువురు నాయకులు వైఎస్ జగన్ కలిశారు ఈ సందర్భంగా జిల్లాలలోని రాజకీయ విషయాలపై చర్చించినట్లు సమాచారం**తోపులాట జరగడంతో కిటికీల అద్దాలు ధ్వంసం** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొందది. పులివెందుల పర్యటనలో భాగంగా మంగళవారం తన తండ్రి జన్మదిన సందర్భంగా నివాళులర్పించి పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించేందుకు వచ్చిన వెంటనే అక్కడికి వచ్చిన జనం జగన్ కలిసేదుకు భారీగా రావడంతో తోపులాట జరగడంతో కిటికీ అద్దాలు ధ్వంసం అయ్యాయి.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

- మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం
- యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

**కడప జూలై 08:–** యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వక్తలు ఏ.డి డిసబిలిటీ కృష్ణ కిషోర్, రిమ్స్ వైస్ ప్రిన్సిపాల్ డా.విజయ్ భాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.వంశి కృష్ణ లు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు



పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , హోం మంత్రి గారు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలన్న సంకల్పంతో ఉన్నారని, మనమందరం సమష్టిగా మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా ముందుకెళ్లాలన్నారు.కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.పోలీసు యంత్రాంగం గంజాయి ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమా పేందుకు కఠిన చర్యలు చేపడుతున్నారని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ వైద్య అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరిపాలనాలో తొలి అడుగు -సుపరి పాలనతోటే ఇంటింటికి వెలుగు

- బీసీ వెల్ఫేర్ చేనేతజౌళి శాఖ మంత్రి సంజీవరెడ్డి గారి సవితమ్మ

**చెన్నూరు జూలై 08:–** ప్రతి అడుగు ప్రగతి పథం ప్రతి పథకం పేద వారి ఇంటిలో వెలుగు నింపడమే ప్రభుత్వం సుపరిపాలనలో ఇది తొలి అడుగు మాత్రమేనని బీసీ వెల్ఫేర్ చేనేత జౌళిశాఖ మంత్రి( జిల్లా ఇన్చార్జి మంత్రి) సంజీవరెడ్డి గారి సవితమ్మ అన్నారు. మంగళవారం ఉదయం చెన్నూరు బెస్త కాలనీ నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తో కలిసి ఆమె పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో ఇంటింటి వెళ్లి మహిళలను పలకరించి కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు .ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా సమస్యలు ఉంటే తమకు చెప్పాలని ఆమె గ్రామస్తులను అడిగితెలుసుకున్నారు .అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఒక విజన్ కలిగిన నాయకుడని ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆమె అన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వాన్ని ఆమె తెలిపారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి. ఎంతమంది పిల్లలు పాఠశాలకు వెళితే అంతమందికి అమ్మ ఒడి ఇస్తానని చెప్పి, అధికారంలోకి రాగానే ఒకరికి అమ్మ ఒడి అని చెప్పడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆయన పాలనలో అంత రంగులు వేయడానికే సరిపోయిందని పిల్లల పుస్తకాలకు బ్యాగులకు, సచివాలయాలకు ప్రతి విషయంలో ఆయన రంగులు వేయడానికి కాలం వెల్లబుచ్చడం జరిగిందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు బ్యాగులు సరఫరా చేయడం జరిగిందని వాటన్నిటి పైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిమ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన అంటే పరదాలు కట్టడానికి చెట్లు నరకడానికి తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆమె తెలిపారు. ఆయన ప్రభుత్వంలో వికలాంగులకు వృద్ధులకు 2000



పెన్షన్ నుండి 3000 వరకు పెన్షన్ పెంచాలంటే ఐదు సంవత్సరాల కాలం పట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే మూడు వేల నుండి నాలుగు వేల వరకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి వెళితే అంతమంది పిల్లలకు 15వేల రూపాయలు చొప్పున తల్లికి వందనం పథకం ద్వారా అందించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే తగ్గింది అన్నారు. అలాగే సార్వత్రిక ఎన్నికలలో సూపర్ సిక్స్ పథకం కింద ఏవైతే ప్రజలకు హామీ ఇచ్చారో వాటన్నిటిని కూడా మొదటి సంవత్సరంలోనే ఈ 80% పూర్తి చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు ఇదేనని ఆమె అన్నారు, అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థులకు 15వేల రూపాయలు చొప్పున ఇవ్వడమే కాకుండా మహిళలకు దీపం పథకం ద్వారా మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరిగింది. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులకు సబ్సిడీతో కూడిన యంత్రాలు పనిముట్లు, ఇవ్వడమే కాకుండా నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు కూడా సరఫరా చేయడం జరిగిందన్నారు. అలాంటి ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కలిగినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారని ముఖ్యంగా నారా లోకేష్ కొప్పర్తిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని, జిల్లాకు ఉక్కు పరిశ్రమ తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. చెన్నూరు గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఇస్తే వాటన్నిటిని పరిశీలించి నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, రామన శ్రీలక్ష్మి, తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజ్జన్న), గుమ్మల్ల మల్లికార్జునరెడ్డి, పొట్టి పాటి హనుమాన్ రెడ్డి , పొట్టి పాటి జగదీశ్వర్ రెడ్డి, సీతమ్మ గారి శ్రీకాంత్ రెడ్డి, ఆకుల బాబు, ఆకుల చలపతి , ముండ్ల శ్రీనివాసులు రెడ్డి, షబ్బీర్, కుంచం రామకృష్ణారెడ్డి , ఆవుల బసిరెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, పాలగిరి పెద్ద సుబ్బారెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, వేల్పుల సుబ్రహ్మణ్యం, యామాల మణికంఠ, తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే దేశావ్యాపిత సార్వత్రిక సమ్మెకు యుటిఎఫ్ మద్దతు

**చెన్నూరు జులై 08:–** దేశవ్యాపితంగా ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెకు యూటీఎఫ్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి లక్ష్మీరాజాతెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్వ సమ్మె సందర్భంగా జరిగేర్యాలీ నిరసన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ తీసుకువచ్చిన నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల పనిగంటలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన తెలిపారు అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అధిక ధరలను తగ్గించాలని అలాగే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాల ఫలిత ంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్న చరిత్ర కార్మిక సంఘాలకు ఉందన్నారు. అలాంటి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచటాన్ని వెంటనే కేంద్రం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 9న జరుగుతున్న ర్యాలీలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని కార్మికులకు సంఘీభావం మద్దతు తెలియజేస్తామని తెలిపారు.

## సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం వాయిదా



**తిరుపతి జూలై 08:–** నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూలై 9న నిర్వహించాల్సిన వినాయక సాగర్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, దుకాణాల వేలం ను అనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని 1) వినాయక సాగర్ పార్కు నందు ప్రవేశ రుసుము వసూలు మరియు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొనే హక్కులు కొరకు, 2) వినాయక సాగర్ పార్కులోని గేమ్ జోన్ నిర్వహణకు, 3) కరకంబాడి మెయిన్ రోడ్డులో బొంతాలమ్మ గుడి వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ లోని రెండవ అంతస్తు ప్రస్తుతము ఉన్న యధాస్థితిలో మరియు 4) ఇందిరా మైదానము లో గల స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు క్రీడాకారుల నుండి నెలసరి రుసుములు వసూలు చేసుకొనే హక్కు కొరకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం ను జూలై 9వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సి ఉంది. అయితే కొన్ని అనివార్య కారణముల వలన వేలం ను వాయిదా వేస్తున్నామని తెలిపారు. తదుపరి సీల్డ్ టెండరు, బహిరంగ వేలం తేదీలను త్వరలో తెలియజేస్తామని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మహానేతకు ఘన నివాళి

- వైఎస్ఆర్సిపి 23 డివిజన్ ఇంచార్జ్ ఐస్ క్రీమ్ రవి



**కడప జూలై 08:–** రైతు బాంధవుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆరోగ్యశ్రీ ప్రదాత కార్మిక జీవితాల్లో వెలుగును నింపిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైయస్సార్సీపీ 23 డివిజన్ ఇన్చార్జి ఐస్ క్రీమ్ రవి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి పెద్ద కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం తండ్రి అడుగుజాడల్లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా ప్రస్థానం ఇచ్చిన హామీలన్నిటిని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమలు చేయడం జరిగిందన్నారు. వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెనుదన్నుగా వైసీపీ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇప్పటికీ యావత్ లోకమంతా వైసిపి వెంటా నడుస్తుందని తెలిపారు. ఈ వైయస్సార్ సిపి నాయకులు జాషువా నాగరాజు, సంపత్, బాబు, మహిళా నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజిని దెబ్బతీసేందుకు మాజీ సీఎం జగన్ కుట్ర: మంత్రి పయ్యావుల



**ఉరవకొండ జూలై 08:-** ఏపీ బ్రాండ్ ను దెబ్బతీసేందుకై మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తూ రాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నదంటూ గగ్గోలు పెడుతున్నారని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మాట్లాడుతూ -రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ఖజానా మరియు ప్రజలపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తున్నట్లు నటిస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు- ప్రజలు తమకు ఓట్లు వేయలేదనే అక్కసుతో ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకునేందుకు పరోక్షంగా ప్రయత్నిస్తున్నారు -రాష్ట్రాభివృద్ధికై ఏపిఎండిసి ద్వారా రూ.9 వేల కోట్ల మేర ఋణా తెచ్చేందుకు ప్రభుత్వం జి.ఓ. నెం.32 ను ఈ ఏడాది మార్చిలో జారీ చేసినప్పటి నుండి ఆ ఋణం రాకుండా అడ్డ పడేందుకు విఫలయత్నం చేశారు.-జర్మనీలో పనిచేస్తున్న విప్రో ఉద్యోగి ఉదయభాస్కర్ అనే అతనితో బాంబో మార్కెట్లోని పెట్టుబడిదాలు అందరికీ పెట్టుబడులు పెట్టవద్దు అంటూ దాదాపు 200 మెయిల్స్ పంపించారు. -వారి పార్టీకి చెందిన రాజ్య సభ సభ్యులు మరియు ఫైనాన్సు స్టాండింగ్ కమిటీ సభ్యులతో కేంద్ర ప్రభుత్వానికి /ఆర్.బి.ఐ.కి / సెబీ కి కంప్లైంట్స్ పెట్టించారు, వారి పార్టీ సభ్యులు లేళ్ల అప్పరెడ్డితో హైకోర్టులో పిల్ వేయించారు- గతంలో వారు ప్రవేశ పెట్టిన డైరెక్టు డెబిట్ మెకానిజమ్ తప్పని గగ్గోలు పెడుతూ ఎంతో రాద్ధాంతం చేశారు, కానీ ఈ విధానాన్నే దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్నారు-ఇన్ని చేసినప్పటికీ ఆర్.బి.ఐ., సెబీ వారు క్లియరెన్సు ఇవ్వడంతో పెట్టుబడిదారులు ఓవర్ గా సబ్ స్క్రైబ్ చేయడం జరిగింది, అయినా వాళ్ల ఏడుపులు ఆపలేదు-వారి ప్రభుత్వ హయాంలో ఎన్నో తాకట్టు పెట్టారు, ఏపిఎండిసి ద్వారా రూ.7 వేల కోట్ల మేర ఋణాన్ని పొందేందుకు జి.ఓ.నెం.35 ను 2024 మార్చిలో జారీ చేశారు- వీళ్లు ఎన్ని కుట్రలు చేసినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదు, ఓవర్ గా సబ్ స్క్రైబ్ చేశారు-ఇప్పటికైనా వాళ్లు ఏడుపులు ఆపితే మంచిది-రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా వీరు చేసిన తప్పుడు ప్రచారానికి, రాద్ధాంతానికి దేశ ద్రోహం కేసులు వీరిపై పెట్టాలి

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి సవితమ్మకు వినతి పత్రం



**చెన్నూరు జూలై 08:-** చేనేత కార్మికులు పడుతున్న కష్టాలను, ఇబ్బందులను వారి సమస్యలు పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల సుబ్రహ్మణ్యం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు విన్నవించుకుని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం రామనపల్లి చేనేత కార్మికులతో కలిసి మంత్రి సవితమ్మకు తమ సమస్యలను చెప్పుకోవడం జరిగిందని విలేకరులకు తెలిపారు. చేనేత కార్మికులకు ఉచితంగా ఇల్లు వర్క్ షెడ్ నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగిందని అదేవిధంగా, చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని తద్వారా పూర్తి ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించాలని కోరడం జరిగిందని తెలిపారు. అలాగే ప్రతి చేనేత కార్మికుడికి జీవిత బీమా అందించి ప్రమాదవశాత్తు సంఘటన జరిగితే ప్రభుత్వమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందని. రాష్ట్రంలోని ప్రతి చేనేత కార్మికుడికి 30 వేల రూపాయలు ప్రతి ఏటా ఆర్థిక చేయూతని కల్పించాలని కోరామని ఆయన తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి చేనేత కార్మికులకు వెంటనే చేనేత గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని మంత్రి కి విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత సంఘాల నాయకులు, బడిగింజల మురళి , గుగ్గిళ్ళ చాణుక్య ,సుబ్బారావు, బొమ్మన శ్రీకాంత్, మరియు తదితర నాయకులు

## ఘనంగా వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**చెన్నూరు జులై 08:-** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. చెన్నూరు పాత బస్టాండ్ సమీపంలో గల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దగల వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం గావించి పూలమాలలు వేసి జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జీన్ భాస్కర్ రెడ్డి. ఎంపీపీ చీర్ల సురేష్ యాదవులు మాట్లాడుతూ, పేదల పాలిటి పెన్నిధి, ఆరోగ్యశ్రీ సృష్టికర్త దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ప్రజలకు చేసిన సేవలు ఆయన ప్రవేశపెట్టిన అటువంటి సంక్షేమ పథకాలు ఆయన మరణించినప్పటికీ ప్రజల మనసుల్లో ఎప్పటికీ జీవించే ఉన్నాయని తెలిపారు. అంతటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వైయస్సార్ అని వారు కొనియాడారు. అదేవిధంగా మండలంలోని రామనపల్లె గ్రామంలో వైయస్సార్ 76వ జయంతిని పురస్కరించుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవగుడి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు ప్రజలకు మంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆర్ ఎస్ ఆర్. సర్పంచ్ సొంట్టం నారాయణరెడ్డి, తుంగా చంద్రశేఖర్ యాదవ్ ఎంపీటీసీ దుంప నాగిరెడ్డి, పాత కుంట కార్తీక్ రెడ్డి, దేవి రెడ్డి భాస్కర్ రెడ్డి, చిన్నబాబు, కే సుబ్బారెడ్డి, గోసుల జనార్దన్ రెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి, కృష్ణ,, కే కృష్ణారెడ్డి, ఎం కృష్ణారెడ్డి, సంపత్, రామయ్య, సుమన్, వీరమ్మ, కొండారెడ్డి, రమణారెడ్డి, నరసింహులు, గాలి నరసింహులు, బ్రహ్మయ్య, మహేష్ పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడికి "మాలగుండ్ల" ఆధ్వర్యంలో ఘన నివాళులు



**పెనుకొండ జూలై 08:-** పెనుకొండ నియోజకవర్గ కేంద్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ నివాస ప్రాంగంం లో ఏర్పాటు చేసిన ప్రజా నాయకుడు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి 76వ జయంతి కార్యక్రమం లో పెనుకొండ నియోజకవర్గం నలుమూలల నుండి విచ్చేసిన వందలాదిమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షం లో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, అందరికీ భోజన సదుపాయం ఏర్పాటుచేసి ఘనంగా నివాళులు అర్పించిన పిఏసి కమిటీ సభ్యులు మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యం లో పని చేద్దాం అని పిలుపు ఇచ్చిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ ఈ కార్యక్రమానికి హాజరైన పెనుకొండ నగర పంచాయతీ చైర్మన్, ఎంపీపీ, సర్పంచులు ,ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, తదితరులు

## సీఎం చంద్రబాబుతోనే మామిడి రైతుకు మేలు: జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత



**కడప రూరల్ జూలై 08:-** సీఎం చంద్రబాబుతోనే మామిడి రైతుకు మేరీ కలుగుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టం చేశారు. కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండల కేంద్రంలోని బెస్తా కాలనీలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డితో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఇంటింటికీ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయబోతున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామన్నారు. అనంతరం నిర్వహించిన సభలో మంత్రి సవిత మాట్లాడుతూ, రైతుల పేరుతో జగన్ చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. 5 ఏళ్లలో రైతులను జగన్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. చిత్తూరు మామిడి రైతుల పరామర్శ మరో డ్రామాకు తెర తీశాడన్నారు. జగన్ హయాంలో కిలో మామిడిని రూ.9లకు కొనుగోలు చేస్తే.. తమ ప్రభుత్వం రూ.12లు చెల్లిస్తోందన్నారు మామిడి రైతుకు సీఎం చంద్రబాబు వల్లే మేలు కలుగుతోందనన్నారు. అంతకు ముందు జిల్లా ఇన్చార్జి మంత్రి సవితకు బెస్తా కాలనీ వాసులు దారి పొడవునా పూలే వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ ధైర్య పడవద్దు అందరికీ అండగా ఉంటా....

- మాజీ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి
- వేముల చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన వైయస్ జగన్,అవినాష్ రెడ్డిలు



**వేముల జూలై 08:-**ఎవరు కూడా అధైర్య పడవద్దనీ అందరికీ అండగా ఉంటానాని మాజీ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఉదయం విడుపులపాయ లోని తమ తండ్రి సమాధికి నివాళులు అర్పించి పులివెందులకు రోడ్డు మార్గాన వెళ్లే తరుణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి,కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డిలకు వేములలోని పులివెందుల - కడప ప్రధాన రహదారి యందు గల స్థానిక చర్చి వద్ద మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబ శివారెడ్డి, జడ్పిటిసి కోవటం వెంకట బైపిరెడ్డి,ఎంపీపీ చల్ల గంగాదేవి లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానులతో కలిసి ఘన స్వాగతాన్ని పలుకుతూ చర్చిలోనికి ఆహ్వానించారు. చర్చిలో ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించి...పార్టీ శ్రేణులు మండల స్థితిగతులను , వారి సమస్యలను జగన్మోహన్ వివరించగా...వచ్చే ఎన్నికలు అనగా 2029 లో అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్నే అని,పార్టీ కోసం కష్టపడి నష్టపోయిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని,కూటమి నాయకుల అవాంఛనీయ సంఘటనలకు భయపడవద్దని ప్రతి ఒక్కరికి తప్పక న్యాయం చేస్తానని భరోసనిచ్చారు.అనంతరం వైకాపా శ్రేణులు జై జగన్ అంటూ నినాదాలు చేశారు.అలాగే యువత సెల్ఫీల కోసం తమ అధినేత వద్దకుచేరి ఫోటోలు దిగి ఆనందాన్ని వ్యక్తపరిచారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి, జులై 08:-** యాడికి మండలం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో కార్పెంటర్ ఇస్మాయిల్ భార్య రషీద్ పెద్ద కుమారుడు యూనుస్,చిన్న కుమారుడు షోయబ్ వీరి కుటుంబము మరియు ఖధీర్, యాస్మిన్ కుటుంబమంతా కలిసి అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు సిద్ధపరిచి, తమ కుమారుడు యూనుస్ 27వ పుట్టినరోజు శుభ సంద ర్భంగా ప్రేమతో ఆశ్రమంలోని వారందరికీ అన్నదానం చేశారు. ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్యానల్ న్యాయవాదుల నైపుణ్యాలను శిక్షణ



**కడప జూలై 08:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు పానల్ న్యాయవాదులకు న్యాయ సేవా సదన్ కడప నందు "ప్యానల్ న్యాయవాదుల నైపుణ్యాలను పెంపొందించడం మొదలగు అంశాలపై కార్యక్రమం:" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్యానల్ న్యాయవాదుల విధివిధానాలు, సివిల్ కేసులు, విధులు, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు తీర్పుల పట్ల అవగాహన కలిగి ఉండాలి, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమములో ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రైతుబాంధవుడు వైఎస్సార్

**- వైఎస్సార్ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి**







**ప్యాపిలి, జూలై 08:** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడని వైఎస్సార్ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయం లో మంగళవారం వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పరస్పరం పంచుకున్నారు. అనంతరం వైఎస్సార్ నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆరోగ్య శ్రీ, ఉచిత విద్యుత్, 108, 104, రైతు రుణమాఫీ, ఫీజు రియాంబర్స్ మెంట్, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. కులమతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత రాజన్నకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి,గడ్డం భువనేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, రజనీ రెడ్డి, స్టేట్ బూత్ కమిటీ సెక్రటరీ బొర్రా మల్లిఖార్జున రెడ్డి, వి. శ్రీనివాస రెడ్డి, కృష్ణా రెడ్డి, జంగం చంద్రశేఖర్, బషీర్, కొండయ్య, సోమశేఖర్, బోరెడ్డి రఘు, వెంగళం పల్లె సర్పంచ్ రంగస్వామి,ప్రవీణ్, జయరామయ్య, ప్రేమసాగర్ రెడ్డి, శ్రీనివాసులు, అధ్యక్షులు సుంకిరెడ్డి యాదవ్‌లు పాల్గొన్నారు.

# ఎన్‌డిఎ పక్షాల డమ్మీ పాత్ర!



పేరుకే ఎన్‌డిఎ పాలన అయినా..కేవలం మోడీ పాలనే సాగుతోంది. వరుసగా మూడో దఫా మోడీ ప్రధాని కావడానికి ఎన్‌డిఎ పక్షాల మద్దతు అవసరం అయినా...పాలనా పగ్గాలు మోడీ చేతుల్లోనే ఉన్నాయి. మోడీ కనుసన్నల్లోనే పాలన సాగుతోంది. ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలతో ఏ విసయంలోనూ చర్చలు సాగడం లేదు. గతంలో వాజ్‌పేయ్ హయాంలో తరచూ ప్రధాన అంశాలపై చర్చించేవారు. కానీ ఇప్పుడు పదేళ్లలో ఎలా ఉండే ఇప్పుడూ అలానే ఉంది. ఎన్‌డిఎ పక్షాలు కూడా ఇదేమిటని అడిగే ధైర్యం చేయడం లేదు. ప్రధాన సమస్యలపైన చర్చకు పట్టపబట్టడం లేదు. చంద్రబాబు లౌక్యంగా ఎపి వరకే పరిమితం అయ్యారు. నితీశ్ కుమార్ బీహార్‌కు పరిమితం అయ్యారు. ఎపిలో మిర్చి, మామిడి, ధాన్యం ధరల సమస్యలు వస్తున్నా జాతీయ విధానం గురించి చర్చించే ఆలోచన చేయడం లేదు. కొత్తగా ఏర్పడ్డ ఎన్‌డి కూటమినేతలు ఈ విషయంలో ఆలోచన చేయాలి. మోడీ నిర్ణయాలకు తలూపకుండా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని, అందుకు పరిష్కార మార్గాలను కనుగొనాలి. ఇలా విద్య,వైద్యం, మౌళిక వసతులు, రోడ్లు తదితర అంశాల పై జాతీయస్థాయిలో చర్చించి ప్రజలకు అనువైన నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు కేవలం డమ్మీ పాత్ర పోషిస్తున్నాయి. విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది. ఇప్పుడున్న విద్యావిధానం ఉద్యోగాలను, ఉపాధిని చూపడం లేదు. విదేశాలకు వెళ్లి చదువుకుందామనుకుంటే ఖరీదైనదిగా ఆమరింది. దేశంలో విద్య ఖరీదైనదిగా మారింది. విదేశీ విద్య కూడా ఖరీదీయినదిగా మారింది. ఈ క్రమంలో విద్యారంగ సంస్కరణలు రావాలి. విదేశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇతోధికంగా రుణాలు ఇవ్వాలి. పెరిగిన డాలర్ విలువ, రూపాయి పతనంతో వదేశీ మారకం కోసం విద్యార్థులు, టూరిస్టులు అధికంగా రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. బేటీపడావో బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ కనీసం ఆడపిల్లల చదువుల ఖర్చుల గురించి ఆలోచించడం లేదు. ఆడపిల్లలను చదివించడం కూడా భారంగా మారుతోంది. దేశీయంగా కూడా చదువులు భారంగా మారాయి. విదేశాలకు వెళుతున్న ఆడపిల్లలకు కనీసం వడ్డీ మాఫీ పథకం వర్తింప చేయాలన్న డిమాండ్ పట్టించు కోవడం లేదు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో వడ్డీలేని రుణాలను లేదా నామమాత్రం వడ్డీతో దేశీయంగా, విదేశాల్లో ..ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించే లా పథకాలు రూపొందాల్సి ఉంది. కార్పోరేట్ కంపెనీలకు వేలకోట్లు పందేరం చేస్తున్న ప్రభుత్వం విద్యారంగంలో మాత్రం వెసలుబాటు చూపడం లేదు. ఇక్కడ ఉన్నత చదువులకు, విదేశాల్లో ఉన్నత చదువులకు ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. దీనిపై కేంద్రం ఎక్కడా చర్చించడం లేదు. బ్యాంకులు ఉదారంగా, తక్కువ వడ్డీ రుణాలు అందించడం లేదు. విదేశీ విద్యకోసం రుణాలకు వెళ్లే వారికి నేరుగా రుణాలు లభ్యం కావడం లేదు. సవాలక్ష కొర్రీలు పెట్టి బ్యాంకులు తిరస్కరిస్తున్నాయి. మరోవైపు భారత ఆర్థికవ్యవస్థ కుదేలు కావడంతో పాటు,ద్రవ్యోల్బణం పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. బంగారం ధరలు అందకుండా పోగుతున్నాయి. బంగారం అడ్డూఅదుపు లేకుండా పెరిగి పోతున్నా కారణాలు పట్టించుకుని చర్చించడం లేదు. వైద్య సేవల ధరలు భరించలేనంత విపరీతంగా పెరిగాయి. కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీతో సామాన్యులు కుదేలవుతున్నారు. వారిని ఎవ్వరూ పట్టించు కోవడం లేదు. మందుల ధరలు విపరీతంగా పెంచేస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా ఎప్పటికప్పుడు పెంచడంతో సామాన్యుల బతుకు భారంగా మారుతోంది. దీంతో సామాన్యులకు ఊరడింపు దక్కడం లేదు. పన్నుల భారం మోయలేక ప్రజల నడ్డి విరుగుతున్నది. కేంద్రం లోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆర్థికరంగాన్ని నిలబెట్టేలా లేవు. ఎడాపెడా పన్నులు విధించడంలో ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు ఊపిరాడని స్థితికి చేరింది. ఇదంతా ఒక ఎత్తయితే విదేశీ విద్య చదువుకోవాలనే విద్యార్థులకు డాలర్ మారకం తీరని భారంగా మారింది. ఉన్నత చదువులకు వెళ్లాల నుకునే వారికి డాలర్ మారకం 86 రూపాయలకు పైనే కావడంతో తట్టుకోలేక పోతున్నారు. ఫీజులను డాలర్లలో చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఫీజలు భారం తడిసి మోపెడు అవుతోంది. ఏటా వేలాది మంది మనదేశం నుంచి అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళుతుంటారు. వీరికి డాలర్ ఒక్కటే శరణ్యం. డాలర్ రేటు పెరగడం వల్ల ప్రతి ఒక్క విద్యార్థిపై అదనపు భారం పడుతోంది. చదువుకుని తమకాళ్లమీద తాము నిలబడాలన్న లక్షలాది మంది విద్యార్థులకు ప్రభుత్వాల విధానాలు గుదిబండగా మారాయి. ఉన్నత చదువులు భారంగా మారుతున్నాయి. విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి సవాల్‌గా మారింది. డబ్బున్నవాళ్లే చదువుకునేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితితులు కానరావడం లేదు. ఇవన్నీ కూడా ఎన్‌డిఎ పక్షాలు చర్చించాలి. మోడీతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఇంజనీరింగ్, మెడిసిన్ పూర్తి చేసి లేదా ఇతర డిగ్రీలతో విదేశాలకు వెళ్లాలనుకున్న వారికి ప్రధానంగా రెండు సమస్యలు ఎదురవుతున్నాయి. ఒకటి రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. బ్యాంకులు సజావుగా స్పందించడం లేదు. నానా కొర్రీలు పెట్టడంతో యాతన పడాల్సి వస్తోంది. డబ్బున్న వారికి రుణాలు అందుతున్నాయి. కానీ పేదలు, మధ్య తరగతి వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఇకపోతే రుణం పొందినా.. దాని వడ్డీ తడిసి మోపెడు అవుతోంది. విదేశాలకు వెళ్లి, చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగం సంపాదించి వచ్చే సరికి రుణభారం మోయలేనంతగా పెరుగుతోంది. దీంతో సంపాదన అంతా చదువుకోసం తీసుకున్న రుణాన్ని వడ్డీతో సహా చెల్లించడానికే సరిపోతుంది. దీనికి తోడు విదేశీయానం కూడా భారంగా మారింది. ఇంధన ధరల వల్ల విమానరంగం టిక్కెట్లను అమాంతంగా పెంచేసింది. దీంతో అమెరికా తదితర దేశాలకు వెళ్లాలనుకున్న వారికి టిక్కెట్లు భారంగా మారాయి. విదేశీ విద్య కావచ్చు, దేశీయంగా చదువుకునే విద్య కావచ్చు..సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యార్థులు స్వశక్తిమీద బతికేలా చేయాలి. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రుణాలను ఉదరాంగా ఇచ్చేలా చూడాలి. అప్పుడే మన యువత తమకాళ్లమీద తాము నిలబడగలుగుతారు.దేశీయంగా ఉన్నత చదువులు చదివే వారికి, విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళ్లేవారి కోసం ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంకులు నామమాత్రపు గ్యారెంటీతో,నామమాత్రపు వడ్డీతో రుణాలు ఇచ్చేలా విధానాలు సరళీకరించాలి. అందుకు కేద్రం వడ్డీ భరించే పథకాన్ని ప్రవేశ పెడితే మరీ మంచిది. ఈ అంశాలను చర్చించే ధైర్యం ఎన్‌డిఎ పక్షాలు చేయకపోవడం దారుణం కాక మరోటి కాదు.

# నైపుణ్యాలు ఉంటున్నా..ఆవిష్కరణలు ఏవీ

**• మూస చదువులతో రాణించలేకపోతున్న విద్యార్థులు • బ్రిటన్ విద్యావిధానం దూరం పెడితేనే మెరుగు**



న్యూఢిల్లీ,జూలై8(ఆర్ఎన్ఎ): దేశీయ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన అసరముందని గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత విద్యావిధానానికి అద్దం పడుతున్నాయి. ఒకప్పుడు భారతీయ విద్యా ప్రపంచానికి వెలుగుదివ్వెగా ఉండేది. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధి చేసేలా శిక్షణ ఉండేది. కేవలం చదువలే గాకుండా అన్నిరంగాల్లో ఆరితేరేలా చేసేది. గురుకుల విద్యా విధానంలో అలాంటి అద్భుతాలు ఉండేవి. ఆనాడే అందరికీ ఒకే తరహా విద్యావిధానం అమల్లో ఉండేది. నేటి విద్యావిధానంలో మన నైపుణ్యాలు కానరావడం లేదు. సాంకేతికంగా బలంగా ఉంటున్నా ఎందుకనో అద్భుతాలు సాధించడం లేదు. ఐఐటిలు,ఐఐఎంల నుంచి వస్తున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉంటున్నా, ఆవిష్కరణలు రావడం లేదు. ప్రతిదానీకి మనం విదేశీ నైపుణ్యాలపై ఆధారపడుతున్నాం. బ్రిటిషర్ల పాలన మొదలయ్యాక మన గురుకులాలను పాతరేశారు. మెకాలే తరహా విద్యావిధానం పట్టుకుని మనం ఇంకా పాకులాడడం వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడం లేదు. దీనికితోడు విద్యార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తోంది. ఒత్తి పరీక్షల్లో పడి విద్యార్థులు అసువులు బాస్తున్నారు.ఇదే విషయాన్ని ప్రధాని సహా మేధావులు కూడా అంగీకరిస్తున్నారు. అయితే దీనిని మార్చే ప్రక్రియను చేపట్టడం ద్వారా భారతీయ విద్యను అంతర్జాతీ స్థాయిలో పోటీపడేలా చేయాలి. బ్రిటీష్ వాళ్లు తమ అవసరాలను తీర్చుకోవడానికి అనుగుణంగా బానిస వర్గాన్ని సృష్టించే విద్యా విధానాన్ని దేశంలో అమలు చేశారు. జాతీయ విద్యా విధానం అమలుకు సంబంధించి జరుగుతున్న ప్రయత్నాలను వేగవంతం చేయాలి. కేవలం డిగ్రీ పట్టాలను అందిచడమే కాకుండా దేశాన్ని ముందుకు నడిపే మానవ వనరులను అదించేలా విద్యా వ్యవస్థ ఉండాల్సి అవసరం గుర్తించాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. అయితే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరముంది. ఇప్పుడు పిల్లలంతా ఇతరులపై పోటీ పడేందుకు గూగుల్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రతిదీ గూగుల్‌లో సర్చ్ చేయడం అలవాటు చేసుకున్నారు. శారీరక శ్రమతో పాటు మానసిక ధృఢత్వాన్ని ప్రస్తుత విద్యావిధానంలో అమలు కావడం లేదు. మన విద్యా ప్రాంగణాలలో అలాంటి పిల్లలకు అవసరమైన వాతావరణం కల్పించాల్సి ఉంది. ఎన్ఇపి ద్వారా భారతీయ భాషల్లో విద్యనభ్యసించేందుకు తలుపులు తెరుచుకోవాలి. ప్రపంచ విద్యాభ్యాస గమ్యస్థానంగా భారత్ ఎదిగేలా చేయాలి. ఎంతసేపూ మనం విదేశాలకు వెళ్లకుండా మనవద్దకే వచ్చేలా చేయగలగాలి. అప్పట్లో వలస పాలకుల సొంత అవసరాలు తీర్చుకోవడమే ఆ విద్యా వ్యవస్థ లక్ష్యంగా మారింది. ఇప్పటికీ చాలా వరకు మార్పు లేకుండానే అది కొనసాగుతోంది. విద్యావ్యవస్థ అంటే కేవలం డిగ్రీ హోల్డర్లను ఉత్పత్తి చేయడమే కాదు. దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మానవ వనరులను అందించాలన్న లక్ష్యం కావాలి.డిగ్రీల కోసం కాకుండా, భవిష్యత్ వర్క్‌ఫోర్స్‌గా తమను తాము రూపొందించుకునేందుకు యువత సిద్ధం కావాల్సి ఉంది. విద్యా వ్యవస్థను సంకుచిత ఆలోచనల నుంచి బయటికి తీసుకురావాలి. అప్పుడే మన లక్ష్యం నెరవేరగలదు. అందుకు మానవవనరులను అభివృద్ధి చేసే విద్యావిధానం రావాల్సి ఉంది. చదువు ఏదయినా స్వశక్తితో నిలబడగలిగేలా పౌరులను తీర్చిదిద్దగలగాలి.

# స్థితప్రజ్ఞతతోనే మానసిక ప్రశాంతత ! (ఆధ్యాత్మిక చింతన)



**తిరుమల,జూలై8:** కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ స్థితప్రజ్ఞత అలవాటు చేసుకుంటే మానసిక ప్రశాంతత చేకూరుతుంది. జీవితమంటేనే నిత్య సంఘర్షణ. కష్టాలు, సుఖాలు, దఃఖాలు ఉండనే ఉంటాయి. అవి నిరంతరం మనలను వెన్నంటి ఉంటాయి. ఎవరి జీవితం కూడా పూలపాన్పులా ఉండదు. డబ్బు ఉన్నవారుకూడా మరింత డబ్బు సంపాదించేక్రమంలో సుఖాన్ని పొందడం లేదు. పదవులు ఉన్నవారు ఉన్నత పదవుల కోసమో, పదవులను రక్షించుకోవడం కోసమో ప్రశాతం జీవనం సాగించడం లేదు. జీవితం ఉలా ఉన్నా...స్థిమితంగా ఉండడం అన్నది అలవాటు వల్ల వచ్చే విద్య. దీనికి మనం సిద్దంగా ఉంటే చాలు. మనస్సును అదుపులో పెట్టుకోగలిగితే ఏదైనా సాధించవచ్చు. సంతోషంగా ఉండేవాడిలో కక్షలు, కార్పణ్యాలు కనిపించవు. ఇతర ఏ పట్టింపులూ ఉండవు. డబ్బుతో అధికారంతో ప్రమేయం ఉండదు. నిజానికి వారికి శత్రువులే ఉండరు. కొందరు ఎన్ని కష్టాలనైనా అవలీలగా భరిస్తారు. అనారోగ్యం సంసార బాధ్యతలు ఒంటరితనం లాంటి ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూనే ఉల్లాసంగా కనిపిస్తారు. మంచి అలవాట్లు జీవనశైలి సైతం సంతోషాన్నిస్తాయి. భూటాన్ రాజ్యం ధనిక దేశం కాదు. కానీ, అక్కడి ప్రజలు ఎప్పుడూ ఆనందంగా ఉంటారట. చాలావరకు వారంతా వజ్రయాన బౌద్ధులు. తొలి శతాబ్దంలో భారతదేశం నుంచి భూటాన్ వెళ్ళిన బౌద్ధ సన్యాసి పద్మసంభవుడు వారికి గురువు. ఆనందంగా జీవించడంలో దైవత్వం ఇమిడి ఉందని ఆయన చెప్పిన సూత్రాన్ని అక్కడి ప్రజలు ఇప్పటికీ నమ్ముతారు. అలాంటి జీవన విధానాలనే పాటిస్తారు. ఆనంద స్థితిని అందుకోవడం కష్టతరం కాదని బుద్ధుడి తొలి శిష్యుల్లో ఒకడైన ఆనందుడు రాసిన దమ్మమార్గం చెబుతోంది. ఆనందం అంతరాంతరాళాల్లోంచి ఉబికి వచ్చేది. అనుభవానికి మరే ఇతర లౌకిక ఊరటకు సంబంధం లేదు. అదొక మధురానుభూతి.

# డాలర్ దెబ్బకు రూపాయి విలవిల

**- రూపాయిని నిలబెట్టే మార్గమేదీ**



**ముంబయి,జూలై8:** అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ రోజురోజుకు పతనం అవుతోంది. అమెరికా బెదరింపులతో ఇప్పుడు అన్ని రంగాల్లో దెబ్బతినేలా ఉంది. ట్రంప్ సుంకాల వల్ల రానున్న రోజుల్లో డాలర్ మారకం మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. ఇది మరింతగా అగాథంలోకి పడిపోతోంది. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా డాలర్ విలువ రూ.85.67కు చేరువయ్యింది. రికార్డు స్థాయికి చేరిన మన విదేశీ మారక నిల్వలు ఇప్పుడు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయి. రూపాయి అదుపునకు ఆర్బీఐ యధేచ్ఛగా డాలర్లను వెదజల్లడం, విదేశీ ఇన్వెస్టర్లు డాలర్లను తరలించుకుపోవడంతో ఇప్పుడు మన వద్ద ఫారెక్స్ నిల్వలు కరిగిపోతున్నాయన్న ఆందోళన కూడా ఉంది. విదేశీ దిగుమతులు కూడా డాలర్‌ను బలోపేతం చేస్తున్నాయి. ఇలా ఒకదాని వల్ల మరొకటి పెరిగిపోవడం, తద్వారా రూపాయి మరింత క్షీణించడం, ధరలు ఆకాశాన్నంటడం చకచకా జరిగిపోతాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇది ఆల్‌టైం రికార్డ్ గా చూడాలి. డాలర్ మారకంలో రూపాయి విలువ రికార్డు కనిష్టస్థాయికి పడిపోయి రూ.85.67 వద్ద డాలర్ మారకం కొనసాగుతున్నది. కరెన్సీ పతనంతో పెట్రోల్, డీజిల్, వంటనూనెలు, పప్పులు తదితరాల ధరలన్నీ ఆకాశాన్ని తాకాయి. రూపాయి పతనాన్ని నిలువరించేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు చేసినా ఉపయోగం లేకుండాపోయింది. 2014కు ముందు బిజెపి అధికారంలోకి రాకముందు.. డాలర్‌తో రూపాయి విలువ 68కి పడిపోతే నరేంద్ర మోడీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రూపాయి ఐసియులో పడిపోయిందని.. తాము అధికారంలోకి వస్తే దేశీయ కరెన్సీని ప్రపంచ మార్కెట్‌లో నిలదొక్కుకునేలా చేస్తామని అనేక గొప్పలు చెప్పారు. ప్రస్తుతం అంతకంటే దారుణమైన స్థితిలోకి రూపాయి పడిపోతున్నప్పటికీ.. కట్టడి చర్యలు కానరావడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. దేశీయ గణంకాలు బలహీనంగా చోటు చేసుకో వడానికి తోడు అంతర్జాతీయం గా డాలర్ విలువ పెరగడం రూపాయిని ఒత్తిడికి గురి చేసిందని ఆర్థిక నిపుణులు పేర్కొన్నారు. ప్రస్తుత ఏడాది జూన్‌లో భారత ఎగుమతుల కంటే దిగుమతులు అధికంగా చోటు చేసుకోవడం.. రికార్డ్ స్థాయిలో వాణిజ్య లోటు పడటంతో రూపాయిపై మరింత ఒత్తిడి చోటు చేసుకుంది. డాలర్‌తో రూపాయి విలువ ఇంతటితోనే ఆగుద్దని అనుకోవడానికి లేదని ఆర్థికనిపుణులు పేర్కొంటున్నారు. భారత్‌లోనూ మందగమన భయాలు, అధిక చమురు ధరలు, అంతర్జాతీయ ప్రతికూల అంశాలు, ఎఫ్ఐఐలు వరుసగా తరలిపోవడం, ఆర్‌బిఐ వద్ద మారకం నిల్వలు తగ్గిపోవడం తదితర అంశాలు రూపాయిని కుదేలు చేస్తున్నాయి. రూపాయి పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశంలో దిగుమతి ఆధారిత అనేక ఉత్పత్తుల ధరలు భారీగా పెరగనున్నాయి. చమురు ధరలు ఎగిసిపడనున్నాయి. అధిక ధరలతో ఇప్పటికే ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. విదేశీ అప్పులు తీవ్ర భారం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రజలపై మరింత పన్నుల భారాన్ని మోపనుంది. ద్రవ్యోల్బణం ఎగిసిపడనుంది. వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం పడనుంది. ఈ చర్యలను కట్టి చేసేందుకు ఆర్థిక ప్రణాళికలు అవసరం. విదేశాల నుంచి దిగుమతలుపై కఠిన ఆంక్షలు విధించాల్సిందే. అలాగే మన పంట విధానాలను సమీక్షించి ఎగుమతులను ప్రోత్సహించాలి. కరెంట్ ఖాతా లోటు, వాణిజ్య లోటు వాటి లోతెంతో చూపిస్తున్నాయి. విదేశీ రుణం పెరిగి పోయింది. రూపాయి నిలువునా పతనమయ్యింది. వీటికి తోడు చమురు, పెట్రో కంపెనీలపై రూ.లక్ష కోట్ల ఆదాయాన్ని తెచ్చేందుకు పన్నులు వడ్డించారు. బంగారం పై సుంకాలు వేసి ధరలు పెంచేశారు. జీఎస్టీ మినహాయింపులో ఉన్న నిత్యావసరాలపై కూడా పన్ను వేశారు. ఆర్థిక మంత్రి చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వానికిది ఇప్పుడు అసాధరణ పరిస్థితే. ఆర్థిక వ్యవస్థను ఎలా గాడిన పెట్టాలో దిక్కుతోచని స్థితి ఏర్పడింది. వచ్చే కొద్ది నెలల్లో అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు మాంద్యంలో చిక్కుకొంటే, భారత ఆర్థిక వ్యవస్థ సైతం తీవ్ర సంక్షోభంలోకి జారుకొంటుందని విశ్లేషకులు అంటున్నారు. బ్యాంకింగ్, కరెన్సీ, రుణ సంక్షోభాలు ముంచెత్తుతాయని అంతర్జాతీయ సంస్థలు హెచ్చరిస్తున్నాయి. కేంద్ర తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే వృద్ధి రేటు కుప్పకూలు తుందని ఇప్పటికే పలుమార్లు హెచ్చరించారు.

# వింబుల్డన్‌లో మెరిసిన కోహ్లీ, అనుష్క



క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టిస్తున్న విరాట్ కోహ్లీ, బాలీవుడ్ స్టార్ అనుష్క శర్మ దంపతులు ఇప్పుడు టెన్నిస్ అభిమానులను కూడా ఆకట్టుకుంటున్నారు. ఇటీవల లండన్‌లోని వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ 1 టెన్నిస్ ప్లేయర్ నోవాక్ జొకోవిచ్ ఆడిన మ్యాచ్‌ను వీక్షించడానికి వారు హాజరయ్యారు. జొకోవిచ్‌కి మద్దతుగా రాయల్ బాక్స్‌లో కూర్చున్న విరుష్క దంపతుల ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వింబుల్డన్ 2025లో భాగంగా జరిగిన రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో నోవాక్ జొకోవిచ్ ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌తో తలపడ్డాడు. ఈ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. జొకోవిచ్ మొదటి సెట్‌ను 1-6తో కోల్పోయినప్పటికీ, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని తదుపరి మూడు సెట్లను 6-4, 6-4, 6-4తో గెలిచి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఈ అద్భుతమైన విజయాన్ని విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ ఎంతో ఉత్సాహంగా వీక్షించారు. విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వారి స్టైలిష్ లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కోహ్లీ టాన్ బ్రౌన్ బ్లేజర్, తెల్ల షర్ట్, నమూనా గ్రే టైతో డ్యాపర్‌గా కనిపించాడు. అనుష్క శర్మ తెల్లటి బ్లేజర్‌తో, సింపుల్ మేకప్‌తో ఎలిగెంట్‌గా మెరిసింది. వారిద్దరూ వింబుల్డన్ వాతావరణానికి తగ్గట్టుగా సాంప్రదాయ దుస్తులలో వచ్చి అందరి ప్రశంసలు పొందారు. జొకోవిచ్ విజయం పట్ల విరాట్ కోహ్లీ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ కూడా పెట్టాడు. "ఎంత అద్భుతమైన మ్యాచ్. గ్లాడియేటర్‌కు ఎప్పటిలాగే ఇది సులభమైన పని" అని జొకోవిచ్‌ను ఉద్దేశించి రాశాడు. ఈ వ్యాఖ్యలు జొకోవిచ్‌తో కోహ్లీకి ఉన్న స్నేహబంధాన్ని, అతని ఆట పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తున్నాయి. కాగా, విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ వింబుల్డన్‌కు రావడం ఇదే మొదటిసారి కాదు. పదేళ్ల క్రితం 2015లో కూడా ఈ జంట ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌ను వీక్షించారు. అప్పటి, ఇప్పటి ఫోటోలను పోలుస్తూ అభిమానులు సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత, తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడానికి లండన్‌లో ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వింబుల్డన్ పర్యటన కూడా అందులో భాగమే. క్రికెట్, బాలీవుడ్ రంగాలకు చెందిన ఈ ప్రముఖ జంట వింబుల్డన్‌లో సందడి చేయడంతో, టెన్నిస్ ప్రపంచంలో కూడా వీరు హాట్ టాపిక్‌గా మారారు. వారి అభిమాన క్రీడాకారుడికి మద్దతు ఇవ్వడానికి వారు చూపిన ఆసక్తి, వారి స్టైలిష్ లుక్‌లు ఎందరినో ఆకట్టుకున్నాయి.

# లార్డ్స్‌లో శుభమన్ గిల్ చరిత్ర సృష్టిస్తారా ..?



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే మూడో టెస్ట్ మ్యాచ్ జూలై 10న మొదలవుతుంది. ఈ మ్యాచ్ క్రికెట్ మక్కాగా పిలుచుకునే లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ గెలిచిన జట్టు సిరీస్‌లో పైచేయి సాధిస్తుంది కాబట్టి, రెండు జట్లకు ఈ మ్యాచ్ చాలా ముఖ్యం. మొదటి టెస్ట్‌లో ఇంగ్లాండ్ 5 వికెట్లతో గెలిచింది. కానీ రెండో టెస్ట్‌లో టీమిండియా ఇంగ్లాండ్‌ను 336 పరుగుల భారీ తేడాతో ఓడించి కొత్త రికార్డు సృష్టించింది. ఇప్పుడు రెండు జట్లు మూడో మ్యాచ్ కోసం రెడీ అవుతున్నాయి. లార్డ్స్‌లో మ్యాచ్ జరుగుతుంది కాబట్టి తామే గెలుస్తామని ఇంగ్లాండ్ టీమ్ నమ్మకంతో ఉంది. ఎందుకంటే, ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు కేవలం మూడు సార్లు మాత్రమే గెలిచింది. 1932 నుంచి లార్డ్స్‌లో టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతున్నా ఇప్పటివరకు మూడు విజయాలే వచ్చాయి. లార్డ్స్ మైదానంలో టీమిండియా ఇప్పటివరకు 19 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌లలో గెలిచింది, 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. మిగిలిన 12 మ్యాచ్‌లలో భారత జట్టు ఓడిపోయింది. ఈ గణాంకాలను చూస్తే లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ గెలవడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు అనిపిస్తుంది. అయితే లార్డ్స్ మైదానంలో ఆడిన చివరి మూడు టెస్ట్ మ్యాచ్‌లలో టీమిండియా 2 మ్యాచ్‌లలో గెలిచింది. కాబట్టి ఈసారి కూడా భారత జట్టు నుంచి మంచి ప్రదర్శనను ఆశించవచ్చు. ముఖ్యంగా 2021లో లార్డ్స్ మైదానంలో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా చరిత్ర సృష్టించింది. 2021లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తరపున కేఎల్ రాహుల్, మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడారు. రాహుల్ 134 పరుగులు చేయగా, మహ్మద్ సిరాజ్ 8 వికెట్లు తీసి ఆ గొప్ప విజయాన్ని అందించారు. ఇప్పుడు రాహుల్, సిరాజ్ ఇద్దరూ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో రాహుల్ సెంచరీ చేసి మెరిస్తే, మహ్మద్ సిరాజ్ ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో 7 వికెట్లు పడగొట్టాడు. కాబట్టి వీరిద్దరి నుంచి లార్డ్స్ మైదానంలో మంచి ఆటను ఆశించవచ్చు. దీని ద్వారా మరోసారి క్రికెట్ కాశీలో మన టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని ఆశిస్తున్నారు. 1986: కపిల్ దేవ్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్ జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించి లార్డ్స్ మైదానంలో మొదటి విజయాన్ని నమోదు చేసింది. లి 2014: మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్సీలో భారత జట్టు ఇంగ్లాండ్‌ను 95 పరుగుల తేడాతో ఓడించింది. లి 2021: విరాట్ కోహ్లీ నాయకత్వంలోని టీమిండియా అద్భుతమైన ఆటతీరుతో ఇంగ్లాండ్ జట్టును 151 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించింది. ఇప్పుడు శుభమన్ గిల్ నాయకత్వంలో యువ భారత జట్టు లార్డ్స్ మైదానంలో ఆడేందుకు సిద్ధంగా ఉంది. దీని ద్వారా క్రికెట్ మక్కాలో భారత జట్టుకు నాలుగో విజయాన్ని అందిస్తారా అనేది వేచి చూడాలి.

# పెళ్లి పేరుతో నమ్మించి లైంగిక వేధింపులు



క్రికెటర్ యష్ దయాల్‌పై కేసు నమోదు చేశారు. ఘజియాబాద్‌కు చెందిన ఒక మహిళ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు యశ్ దయాల్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యశ్ దయాల్ గత కొంతకాలం నుంచి తనను శారీరక, మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆమె ఆరోపణలు చేసింది. ఆదివారం అర్ధరాత్రి ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలు ముఖ్యమంత్రి ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఈ విషయాన్ని లేవనెత్తడంతో పోలీసులు ప్రాథమికంగా వివరాలు సేకరించిన తరువాత బౌలర్ యశ్ దయాల్ పై చర్యలు చేపట్టారు. మహిళ యష్ దయాల్‌తో ఐదు సంవత్సరాలుగా సంబంధం కలిగి ఉంది. క్రికెటర్ పెళ్లి చేసుకుంటానని తనను నమ్మించి మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో మోసం చేసిన తను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనతో శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. తాను యశ్ దయాల్ కుటుంబానికి తెలుసునని, క్రికెటర్ ను కూడా తన కుటుంబసభ్యులకు పరిచయం చేశానని చెప్పింది. యశ్ దయాల్ కుటుంబం సైతం తనను "కోడలిగా" అంగీకరించారని, దాంతో తన నమ్మకం రెట్టింపు అయిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. కానీ శారీరక అవసరాలు తీర్చుకున్నాక, పెళ్లి చేసుకోకుండా మోసం చేశాడని ఘజియాబాద్‌కు చెందిన యువతి ఆరోపించింది..కొన్ని రోజుల కిందట బాధితురాలు ఫిర్యాదు చేయగా.. ఆమె నుంచి వివరాలు సేకరించిన పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 69 కింద యశ్ దయాల్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కుటుంబం తనను అంగీకరించడంతో పెళ్లి పేరుతో తనతో లైంగిక సంబంధం పెట్టుకుని.. ఇప్పుడు ముఖం చాటేస్తున్నాడని యశ్ దయాల్‌పై మహిళ సంచలన ఆరోపణలు చేసింది. బాధితురాలి ప్రకానం.. యశ్ దయాల్ పలువురు మహిళలతో సంబంధం కలిగి ఉన్నాడు. తనతో పాటు పలువురు యువతులను పెళ్లి పేరుతో యశ్ దయాల్ మోసం చేశాడు. సహాయం కోసం మహిళా హెల్ప్‌లైన్ 181కి ఫోన్ చేశానని ఆమె పేర్కొంది. పోలీస్ స్టేషన్ ఈ విషయం ముందుకు సాగలేదు. దాంతో తనకు న్యాయం చేయాలని ఆమె ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించింది. తన వాదనలకు మద్దతుగా ఫోటోలు, కాల్ రికార్డులు, ఇతర ఆధారాలను పోలీసులతో పంచుకున్నానని మహిళ పేర్కొంది. తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎంవో అధికారులను ఆదేశించింది. ప్రేమ, పెళ్లి పేరుతో ఇంకెంత మంది మహిళల జీవితాలతో యశ్ దయాల్ ఆడుకుంటున్నాడోనని బాధితురాలు అంటోంది..కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహిళ సాక్ష్యాలను, వాంగ్మూలాన్ని పరిశీలించిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు ధృవీకరించారు. అయితే, యష్ దయాల్‌ను ఇప్పటివరకు అదుపులోకి తీసుకోలేదు. తదుపరి ధృవీకరణ, విధానపరమైన చర్యల తర్వాత ఏదైనా అరెస్టు చేస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు. న్యాయం కోసం, గౌరవం కోసం పోరాడటానికి తాను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు బాధితురాలు చెప్పారు. ఇది ప్రతీకారేచ్ఛతో చేసిన పని కాదని ఫిర్యాదుదారు స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న ఇతర మహిళలకు ధైర్యాన్ని ఇవ్వాలని బయటకు వచ్చి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ఓటమిపై స్టోక్స్ కుంటిసాకులు




ఇండియాతో జరిగిన రెండో టెస్టులో 336 పరుగుల భారీ తేడాతో ఇంగ్లాండ్ ఓడిపోయిన సంగతి తెలిసిందే. దీంతో బర్మింగ్ హామ్ వేదికపై తన ఫస్ట్ ఎవర్ విక్టరీని టీమిండియా నమోదు చేసింది. అయితే మ్యాచ్ ముగిశాక ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఓటమిపై తన అక్కసును వెల్లగక్కాడు. బర్మింగ్ హామ్ పిచ్ ఉపఖండపు పిచ్ ను పోలి ఉందని, అందుకే తాము ఓడిపోయామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. ఉపఖండపు పిచ్ లపై రెగ్యులర్ గా టీమిండియా ప్లేయర్లు ఆడతారని, తమకు అంతగా అలవాటు లేకపోవడంతో తేలిపోయామని పేర్కొన్నాడు. నిజానికి తొలి టెస్టులో అనూహ్య విజయంతో రెండో టెస్టులో విజయగర్వంతో ఇంగ్లాండ్ బరిలోకి దిగింది. అయితే చక్కని ప్రణాళికతో బరిలోకి దిగిన భారత్ అద్భుత విజయం సాధించింది. తాజాగా ఇలా పిచ్ పై నిందలు వేసి, తమ తప్పు లేదని స్టోక్స్ చెప్పడంపై భారత ఫ్యాన్స్ మండి పడుతున్నారు. ఇండియాలో ఓడిపోయినా, ఇంగ్లాండ్ లో ఓడిపోయినా ఉపఖండపు పిచ్ ల వల్లే ఓడామని ఎలా చెబుతున్నారని విమర్శించారు. నిజానికి బ్యాటింగ్ వైఫల్యంతోనే ఈ టెస్టులో ఇంగ్లాండ్ ఓడిపోయింది. ముఖ్యంగా ఓపెనర్లపై అధికంగా ఆధారపడటం ఆ జట్టు కొంపముంచుతోంది. అలాగే స్టోక్స్ కూడా ఫామ్ లో లేక పోవడం మైనస్ పాయింట్ గా మారింది. అలాగే కీలక బౌలర్లు మార్క్ వుడ్, అట్కిన్సన్ గాయాలతో దూరం కావడం, జోఫ్రా ఆర్చర్ అందుబాటులో ఉన్నా తొలి టెస్టు విజయగర్వంతో తనను వాడుకోకపోవడం ఆ జట్టు ఓటమికి కారణాలుగా చెప్పవచ్చు. ఇక ఉపఖండపు పిచ్ లపై స్పిన్నర్లు పండుగ చేసుకుంటారు. రెండు ఇన్నింగ్స్ లలో కలిపి భారత స్పిన్నర్లకు రెండు వికెట్లు మాత్రమే వచ్చాయి. మరోవైపు ఇంగ్లాండ్ స్పిన్నర్లే ఎక్కువ వికెట్లు తీయడం విశేషం. ఏదేమైనా ఆడలేక మద్దెల ఓడెను అన్నట్లు తమ బ్యాటింగ్ వైఫల్యంపై దృష్టి పెట్టకుండా, నిందను పిచ్ పైకి నెట్టడంపై పలువురు విమర్శిస్తున్నారు. ఇక ఈనెల 10 నుంచి లార్డ్స్ మైదానంలో మూడో టెస్టు ప్రారంభమవుతుండటంతో ఆ వేదికలో ఎలాంటి పిచ్ ను రూపొందిస్తారోనని పలువురు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# మూడో టెస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ!

- లార్డ్స్‌లో జూలై 10న ప్రారంభం
- లార్డ్స్ పిచ్ పేసర్లకు అనుకూలం
- భారీ స్కోర్లు కష్టమేనంటున్న నిపుణులు

భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాట్స్‌మెన్‌లే హవా కొనసాగించారు. రెండు మ్యాచ్‌ల్లోనూ పరుగుల వరద పారించారు. చాలా మంది ఆటగాళ్లు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశారు. రెండు మ్యాచ్‌లు అయ్యాక సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఇప్పుడు మూడో టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో ఆడాలి. మొదటి రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో భారీగా పరుగులు నమోదయ్యాయి. మరి మూడో మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతుందో వివరంగా ఈ కథనంలో తెలుసుకుందాం. మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ మొదటి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి బదులుగా



ఇంగ్లాండ్ 465 పరుగులు చేసింది. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్లతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి. రెండో మ్యాచ్‌లో టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేసింది. దీనికి బదులుగా ఇంగ్లాండ్ 407 పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ ఇంగ్లాండ్ 271 పరుగులకే ఆలౌట్ అయింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు, రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1,692 పరుగులు నమోదయ్యాయి. ఇలా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌ల్లో కలిపి మొత్తం 3,365 పరుగులు వచ్చాయి. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఇప్పటివరకు మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి. మూడో టెస్ట్ కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానం పిచ్‌పై గడ్డి ఉండడం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. దీనివల్ల మ్యాచ్ ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టంగా ఉంటుంది. అయితే, పిచ్ పాతబడుతున్న కొద్దీ బ్యాటింగ్ చేయడం ఈజీ అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. లార్డ్స్ చరిత్రలో ఇప్పటివరకు 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించలేదు . అంటే, ఈ పిచ్ బౌలర్లకు ముఖ్యంగా పేసర్లకు కొంత అనుకూలంగా ఉండే అవకాశం ఉంది. అయినా, బ్యాట్స్‌మెన్‌లు నిలబడితే భారీ స్కోర్లు చేసే అవకాశం లేకపోలేదు.

# జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గా..



శరీరంలో పేరుకుపోయిన అదనపు బరువును వదుల్చుకోవాలంటే క్రమం తప్పకుండా జిమ్ కు వెళుతూ చెమటోడ్చాల్సిందేనని నిపుణులు చెబుతుంటారు. అయితే, తాను మాత్రం జిమ్ కు వెళ్లడం మానేశాకే బరువు తగ్గానని బాలీవుడ్ నటి విద్యాబాలన్ చెప్పారు. దీనికి కారణం తన శరీరంలోకి చేరింది కొవ్వు కాదు, వాపు కావడమేనని వివరించారు. చెన్నైకి చెందిన ఓ సంస్థ సూచించిన ప్రత్యేక డైట్ ఫాలో అవుతూ బరువు తగ్గానని తెలిపారు. దాదాపు ఏడాదిగా తాను జిమ్ కు వెళ్లకుండా, ఎలాంటి వ్యాయామం చేయకుండానే స్లిమ్ గా మారినట్లు వివరించారు.కెరీర్ ఆరంభం నుంచి తన బరువు విషయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న 46 ఏళ్ల విద్యా బాలన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడించారు. గతంలో సన్నబడటానికి డైట్లు మార్చినా, కఠినమైన వర్కవుట్లు చేసినా ఫలితం తాత్కాలికమేనని, మళ్లీ బరువు పెరిగేదని గుర్తుచేసుకున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఈ ఏడాది మొదట్లో చెన్నైకి చెందిన 'అముర' అనే న్యూట్రిషనల్ గ్రూప్‌ను సంప్రదించినట్లు ఆమె తెలిపారు. తన శరీరంలో పేరుకుపోయింది కొవ్వు కాదని, అది కేవలం ఇన్ఫ్లమేషన్ (శరీరంలో ఒక రకమైన వాపు) అని వారు చెప్పినట్లు వెల్లడించారు. "వారు నాకోసం ఇన్ఫ్లమేషన్‌ను తొలగించే ప్రత్యేకమైన డైట్‌ను సూచించారు. అది నాకు అద్భుతంగా పనిచేసింది. బరువు అమాంతం తగ్గిపోయింది" అని విద్యాబాలన్ వివరించారు.ఆ డైట్ మొదలుపెట్టిన తర్వాత తనను ఏడాది పాటు వ్యాయామం చేయవద్దని కూడా ఆ సంస్థ సూచించినట్లు ఆమె చెప్పారు. "ఈ ఏడాది మొత్తం నేను అస్సలు వర్కవుట్ చేయలేదు. అయినా అందరూ చాలా స్లిమ్‌గా మారావని అంటున్నారు. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను" అని అన్నారు. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఇదే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడంలేదన్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కొక్కలాగా ఉంటుందని, దానిని గౌరవించాలని విద్యా బాలన్ చెప్పారు.

# ఎట్టకేలకు ఒటిటిలోకి 'భైరవం'..

%మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్ కలిసి నటించిన యాక్షన్ డ్రామా చిత్రం 'భైరవం' . విజయ్ కనకమేడల ఈ సినిమాకు దర్శకుడు. తమిళంలో సూపర్‌హిట్‌గా నిలిచిన 'గరుడన్' అనే సినిమా రీమేకే ఈ చిత్రం. ఈ ఏడాది మే 30న ఈ సినిమా విడుదలైంది. అయితే దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ సినిమా ఒటిటిలో రానుంది. ప్రముఖ ఒటిటి సంస్థ 'జి5'లో ఈ సినిమా జూలై 18వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని జి5 అధికారికంగా ప్రకటించింది. ఇందకు సంబంధించి ఓ చిత్రానికి సంబంధి ఓ గ్లింప్స్‌ని పోస్ట్ చేసింది.ఇక ఈ సినిమాకు శ్రీచరణ్ పాకాలా సంగీతం అందించగా.. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ ఈ సినిమాను నిర్మించారు. హీరోయిన్లుగా ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్లై హీరోయిన్లుగా నటించారు. అలనాటి నటి జయసుధ కీలక పాత్రలో ఈ సనిమాలో కనిపించారు. మరి థియేటర్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయిన ఈ సినిమా ఒటిటిలో ప్రేక్షకుల మనస్సు దోచుతుందో..? లేదో..?




## మాస్ మహారాజా రవితేజ సోదరుడు కుమారుడు గ్రామీణ యాక్షన్ డ్రామా'మారెమ్మ'




మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ రూరల్ రస్టిక్ మూవీ 'మారెమ్మ' తో హీరోగా సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ సినిమాకు మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. మోక్ష ఆర్ట్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు తమ ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మిస్తున్నారు. సోమవారం మేకర్స్ ఈ చిత్రం ఇంపాక్ట్ ఫుల్ టైటిల్, అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్ రెండింటినీ రిలీజ్ చేశారు. ఇది పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా ఉంటుందని హామీ ఇస్తోంది. ఫస్ట్ లుక్ మాధవ్‌ను రూరల్ అవతార్‌లో పరిచయం చేస్తుంది. చెక్డ్ షర్ట్, లుంగీ ధరించి, మెడలో క్యాజువల్‌గా చుట్టుకున్న టవల్‌తో, మాధవ్ రగ్గడ్ రూరల్ హీరోగా కనిపించారు. అతని చెదిరిన జుట్టు, గడ్డం ఆ పాత్రకు పర్ఫెక్ట్‌గా సరిపోయింది. పోస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంచబడిన ఒక గేదెబలం, ఆధిపత్యాన్ని సూచిస్తుంది. ఈ చిత్రంలో మాధవ్ సరసన దీపా బాలు కథానాయిక గా నటిస్తోంది.

# సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి శివశక్తి దత్త కన్నుమూత

ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆయన తండ్రి, ప్రముఖ గేయ రచయిత, స్క్రీన్ రైటర్ శివశక్తి దత్త (92) కన్నుమూశారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో మంగళవారం ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.శివశక్తి దత్త కేవలం కీరవాణి తండ్రిగానే కాకుండా, తెలుగు చిత్ర పరిశ్రమలో రచయితగా తనదైన ముద్ర వేశారు. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్', 'చత్రపతి', 'సై', 'రాజన్న', 'హనుమాన్' వంటి అనేక విజయవంతమైన చిత్రాలకు



ఆయన అద్భుతమైన పాటలు రాశారు. అంతేకాకుండా కొన్ని సినిమాలకు స్క్రీన్ రైటర్‌గా కూడా ఆయన సేవలు అందించారు.

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి శివశక్తి దత్త పెద్దనాన్న అవుతారు. రాజమౌళి తండ్రి, ప్రముఖ కథా రచయిత వి. విజయేంద్ర ప్రసాద్‌కు ఈయన స్వయానా సోదరుడు. శివశక్తి దత్త మరణంతో కీరవాణి కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఆయన మరణంతో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## సత్యభామగా చేయడం లక్కీగా భావిస్తున్నా



కథానాయకుడు సుహాస్ తాజాగా నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఓ భామ అయ్యో రామ'.మలయాళంలో జో అనే చిత్రంతో అందరి హృదయాలను దోచుకున్న నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) ఈ చిత్రంతో తెలుగులో కథానాయికగా పరిచయమవుతోంది. రామ్ గోధల దర్శకుడు. వీ ఆర్ట్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జూలై 11న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కథానాయిక మాళవిక మనోజ్ పాత్రికేయులతో మాట్లాడుతూ "దర్శకుడు రామ్ 'ఓ భామ అయ్యో రామ' కథ చెప్పగానే నాకు ఎంతో నచ్చింది. ఈ సినిమాలో నా నిజ జీవితానికి ఎలాంటి పోలికలు లేని సత్యభామ పాత్ర చేశాను. నాకు తెలుగు రాకపోయినా.. దాని భావం అర్థం చేసుకుని నటించాను. ఈ సినిమాలో కోసం నాకు స్విమింగ్ రాకపోయినా.. ఓ సన్నివేశంలో షూటింగ్ వాయిదా పడటం ఇష్టం లేక నేను భయపడుతూనే స్విమింగ్ చేశాను.నాకు ఎంతో భయమేసిన సినిమా కోసం చేశాను. సుహాస్ ఎంతో హార్డ్‌వర్క్ చేస్తాడు. సినిమా సెట్‌లో సినిమా కోసం మాత్రమే మాట్లాడతాడు. ఈ సినిమాలోని లవ్ సన్నివేశాల్లో ఫీల్ కొత్తగా ఉంటుంది. తప్పకుండా అందరూ ఎంజాయ్ చేస్తారు. ఎంటర్‌టైన్ అవుతారు. ఈ సినిమా చేయడం, ఇలాంటి పాత్ర లభించడం, సత్యభామ పాత్ర చేయడం నేను ఎంతో లక్కీగా భావిస్తున్నాను. నాకు ఎప్పుడూ, డిఫరెంట్‌గా చాలెంజింగ్ (%జష్ట్రుశ్రీశ్రీవలస్త్రులస్త్ర సఱటటవతీవల్%) పాత్రలు చేయాలని ఉంటుంది. ప్రతి సినిమాలో రొటీన్ పాత్రలు చేస్తే నాకే కాదు ఆడియన్స్‌కు కూడా బోర్ కొడుతుంది.

# కింగ్డమ్ డేట్ ఫిక్స్..
# రికార్డులు తగలబెట్టే ప్లాన్..!

విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి కాంబినేషన్ లో సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో వస్తున్న సినిమా కింగ్డమ్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఈ సినిమా రిలీజ్ డేట్ పై మొన్నటిదాకా కన్ ఫ్యూజన్ ఏర్పడింది. జూన్, జూలై ఈ రెండు నెలల్లోనే సినిమాను రిలీజ్ చేయాలని మేకర్స్ అనుకున్నారు. జూన్ 30 నుంచి సినిమా వాయిదా పడింది. కొత్త రిలీజ్ డేట్ చెప్పలేదు. విజయ్ ఫ్యాన్స్ కింగ్డమ్ రిలీజ్ ఎప్పుడూ అంటూ ఎటాక్ చేయడం మొదలు పెట్టారు.ఇన్ని విషయాల మధ్య ఫైనల్ గా కింగ్డమ్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు మేకర్స్. జూలై 31న కింగ్డమ్ రిలీజ్ ఫిక్స్ చేశారు. అంతేకాదు రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ కోసం ఒక టీజర్ ని కూడా వదిలారు మేకర్స్. కింగ్డమ్ సినిమాపై విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ స్పెషల్ ఇంట్రెస్ట్ గా ఉన్నారు. సినిమా నుంచి ఇప్పటివరకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ అంతా కూడా అంచనాలు పెంచింది. విజయ్ దేవరకొండ కింగ్డమ్ తో సూపర్ కంబ్యాక్ ఇస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటిస్తుంది. సినిమా లో విజువల్స్ అన్నీ చాలా బాగున్నాయి. తప్పకుండా ఫ్యాన్స్ కి ఒక మంచి మాస్ ఫీస్ట్ అందించేలా ఈ సినిమా ఉంటుందనిపిస్తుంది. జెర్సీ తర్వాత గౌతం తిన్ననూరి డైరెక్ట్ చేసిన సినిమాగా కింగ్డమ్ పై భారీ హైప్ ఉంది. మరి ఈ అంచనాలను సినిమా అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. విజయ్ దేవరకొండ మాత్రం కింగ్డమ్ తో మరోసారి తన బాక్సాఫీస్ స్టామినా ప్రూవ్ చేసుకోవాలని ఫిక్స్ అయ్యాడు. టీజర్, సాంగ్స్ లోని మాస్ కంటెంట్ చూస్తే నిజంగానే విజయ్ కోరుకునేలా సూపర్ హిట్ కాదు కాదు బ్లాక్ బస్టర్ వైబ్ కనిపిస్తుంది.




Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656